ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కడప
జిల్లా వార్తలు
5
మంగళవారం 2 జూలై 2024

పింఛన్ల పండుగ

జిల్లా వ్యాప్తంగా సోమవారం పండగ వాతావరణం నెలకొంది. తెల్లవారుజాము నుంచే కూటమి శ్రేణులు, అధికార యంత్రాంగం వీధుల్లోకి వచ్చారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు అందజేశారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన మాటకు కట్టుబడి పింఛను రూ.4వేలు చేశారు. అలాగే ఏప్రిల్ నెల నుంచే పెంచిన పింఛను అందజేస్తామని హామీ ఇచ్చిన మేరకు రూ.3వేలు కలిపి రూ.7వేలు ఇవ్వడంతో పెన్షనర్లలో సంతోషం పెల్లుబుకింది. వృద్ధాప్యంలో ఒక్కసారిగా తమచేతికి రూ.7వేలు రావడంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. చంద్రబాబుకు దీవెనలు అందజేశారు. పలుచోట్ల చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కలెక్టర్ చేపట్టిన ముందస్తు చర్యలతో సోమవారం సాయంత్రానికి 96.79 శాతం పింఛన్ల పంపిణీ పూర్తయింది. మిగిలిన వారికి మంగళవారం పంపిణీ చేయనున్నారు. వలంటీర్లు లేకపోయినా.. ఒక్కరోజులోనే దాదాపు పింఛన్ల పంపిణీ పూర్తికావడం విశేషం.

- తెల్లారేసరికి అందజేత
- అవ్వతాతల్లో వెల్లివిరిసిన ఆనందం
- వృద్ధులకు, వితంతువులకు రూ.7వేలు పంపిణీ
- కడపలో పింఛనుదారులకు సన్మానం
- చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం
- తొలిరోజు 96.79 శాతం పంపిణీ



అలంఖాన్‌పల్లెలో తెల్లవారుజామున 5గంటలకే పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆర్.మాధవి, కడప కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్‌చంద్ చిత్రంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి తదితరులు

(కడప-ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగానే నారా చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పెంపు ఫైలుపై సంతకం చేశారు. 1వతేదీ ఇళ్లవద్దనే పింఛన్లు అందిస్తామని చెప్పారు. చెప్పినట్లుగానే ఇంకా తెల్లారకముందే పింఛన్ల పంపిణీ చేశారు. ఇటు ప్రజాప్రతినిధులు అటు అధికార యంత్రాంగం కూటమి శ్రేణులు కలిసికట్టుగా వెళ్లి పింఛను పంపిణీలో పాల్గొన్నారు. ఓ విధంగా చెప్పాలంటే సోమవారం కడప జిల్లాలో పండుగ వాతావరణం నెలకొంది. అటు పల్లె నుంచి ఇటు మున్సిపల్ కార్పొరేషన్ వరకు పింఛన్ల పంపిణీ కన్నులపండువగా సాగింది. వలంటీర్లు లేకపోతే పింఛన్ల పంపిణీనే జరగదంటూ వైసీపీ అండ్ కో తెగ ఫీల్ అయ్యేది. ఒక్క వలంటీరు లేకుండానే సచివాలయ ఉద్యోగులంతా టకటకా పింఛన్ల పంపిణీ చేపట్టి చంద్రబాబు మార్కు పాలనను చూపించారు. పొద్దుపొద్దునే పింఛను ఇచ్చేటప్పుడు అవ్వతాతల మోముల్లో చిరునవ్వు చూసి సచివాలయ సిబ్బంది, కూటమి నేతలు సంతోషపడ్డారు. మలి వయసులో ఉన్న పండుటాకులకు ఈ విధంగా అయినా ఒకరోజు సేవ చేసే అవకాశం వచ్చిందంటూ సంతోషపడ్డారు. సర్వర్ మొరాయించినప్పటికీ తొలిరోజే సాయంత్రం 7గంటల వరకు 96.79 శాతం పెన్షన్లు పంపిణీ చేసి అధికార యంత్రాంగం తమ సత్తా ఏంటో నిరూపించుకుంది. ఇక పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యేలు, సచివాలయ సిబ్బంది కూటమి కార్యకర్తలు.. ఇలా అందరూ పాల్గొనడంతో సందడిగా పండుగ వాతావరణం సాగింది. జిల్లాలో అన్నిరకాల పింఛన్లు 2,65,774 ఉన్నాయి. అందరికీ కలిపి రూ.178 కోట్లు పంపిణీ చేయాల్సి ఉంది. అయితే తొలిరోజు సోమవారం సాయంత్రం 7గంటకు 2,57,121 మందికి రూ.172.60 కోట్లు పంపిణీ చేశారు. 96.79 శాతంగా నమోదైంది. పింఛన్ల పంపిణీని కలెక్టరు, డీఆర్‌డీఏ అధికారులు పర్యవేక్షిస్తూ క్షేత్రస్థాయిలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూశారు. తొలిరోజే వంద శాతం పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నప్పటికీ సర్వరు మొరాయించడంతో కడప, జమ్మలమడుగు, బద్వేలు ప్రాంతాల్లో పంపిణీ ఆలస్యమైంది.

అవ్వతాతల్లో ఆనందం

సంక్షేమం అభివృద్ధికి టీడీపీ బ్రాండ్ అనే పేరుంది. దివంగత ఎన్టీఆర్ హయాంలో పింఛన్ల పంపిణీ ప్రారంభించారు. చంద్రబాబు సీఎం అయిన తరువాత రూ.200 ఉన్న పింఛన్‌ను అమాంతంగా రూ.2వేలు పెంచేశారు. 2019 ఎన్నికల్లో తాను గెలిస్తే రూ.3వేలు పింఛను ఇస్తామన్న జగన్ వెయ్యి పెంచేందుకు నాలుగేళ్ల టైం తీసుకున్నారు. అయితే చంద్రబాబు రూ.3వేలు ఉన్న పింఛన్‌ను రూ.4వేలకు పెంచడంతో పాటు పెంచిన పింఛన్‌ను ఏప్రిల్ నెల నుంచే అందిస్తామని ప్రకటించారు. చెప్పినట్లుగానే పెంచిన రూ.4వేలతో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు చెందిన బకాయిలను కలిపి రూ.7వేలను అందించారు. ఒక్కసారిగా చేతికి రూ.7వేలు రావడం.. ఇక ప్రతినెలా పింఛను రూ.4వేలు రానుండటంతో అవ్వతాతలు వితంతువుల్లో ఆనందం వెల్లివిరిసింది. మలిసంధ్య జీవితంలో కుటుంబ సభ్యుల నిరాదరణకు గురై కొందరు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వృద్ధాప్యంలో వచ్చే అనారోగ్య సమస్యలు మందుల కోసం ఇబ్బందులు పడేవారు. కొందరు కోడళ్లు పింఛను డబ్బు కోసమే దగ్గరకు తీసుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పెరిగిన పింఛను అవ్వతాతలకు భరోసా కానుంది. ఇక దివ్యాంగులకు రూ.6వేలు, డయాలసిస్ బాధితులకు రూ.15వేలు అందడంతో వారి ఆనందానికి అవధుల్లేవు.



పండుగలా సాగిన పంపిణీ

జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పండుగలా సాగింది. జిల్లాలో ఎమ్మెల్యేలు, కూటమి నేతలు పాల్గొనడంతో సందడిగా నెలకొంది. కడప నగరంలోని అలంఖాన్‌పల్లెలో ఉదయం 5గంటలకే ఎమ్మెల్యే ఆర్.మాధవి, కమిషనర్ ప్రవీణ్‌చంద్, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషా నివాసం ఉండే ఏరియాలో పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. అలాగే.. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి వీఎన్‌పల్లె, కమలాపురంలో పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. ముద్దనూరు మండలంలోని మాదన్నగారిపల్లెలో టీడీపీ నేత భూపేశ్‌రెడ్డి పంపిణీ చేశారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి పింఛన్లు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి పులివెందుల నియోజకవర్గంలో, బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ బద్వేలులో పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి 14 చోట్ల పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. దీంతో కేంద్ర పార్టీ ఆఫీసు నుంచి ఆయనకు ప్రశంసలు అందాయి.

పింఛనుదారులకు సన్మానం

కడపలోని ఎర్రముక్కపల్లెలోని చౌడేశ్వరి ఆలయం వద్ద పింఛనుదారులకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధనరెడ్డి, పూలమాలలు, శాలువాతో సన్మానించారు. పింఛను పంపిణీ కార్యక్రమంలో మామిడితోరణాలు, పూలదండలు వేసి మంగళవాయిద్యాలతో వేడుకగా నిర్వహించారు. వేడుక అనంతరం ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేశారు. మాసాపేటలోని సచివాలయం వద్ద మాసాపేట శివ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కలెక్టరేట్ వద్ద చంద్రబాబు, పవన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.



పింఛను డబ్బుతో హర్షం వ్యక్తం చేస్తున్న జయంతి, లక్ష్మీ నరసమ్మ, సరస్వతి

భరోసా కాదు.. మా బతుకుకు ఆశ



పెంచిన 4వేలు పింఛను మాలాంటి నిరుపేదలకు బతుకుమీద మరింత ఆశను కలిగిస్తోంది. ఒంటరిగా అనాధగా ఈ వయసులో బతుకు గడపాల్సి వస్తుందన్న భయం నిన్నటి వరకు ఉండేది. ఇక అలాంటి భయమే లేదు. చంద్రన్న ఇచ్చిన పెన్షన్ మాలాంటి చిన్న జీవితాల్లో వెలుగు అయింది. ఇక మాకు ఎవరూ లేరు అనే భయం పోయి ఒంటరి కాదు అన్న ధీమా వచ్చింది. చంద్రన్నకు రుణపడి ఉంటాం. ఇచ్చిన మాట ప్రకారం మొదటిసారే రూ.7వేలు ఇచ్చాడు. ఇక నెలనెలా రూ.4వేలు ఇస్తాడు. మాలాంటి పేదలకు ఇంకేం కావాలి. ఆయన చల్లగా ఉండాలి.

- ఉట్టి గంగాధేవి, చెన్నూరు

చంద్రన్న చల్లగా ఉండాలి..



నడవడానికి సరిగా కాళ్లు లేవు. ఈ వయసులో ఎలా బతకాలో అర్థం కాని సమయంలో వికలాంగులకు భరోసాగా నేనున్నానంటూ పింఛను పెంచి ఇవ్వడం నిజంగా మా అదృష్టం. మాట చెప్పాడు. తప్పకుండా ఇస్తున్నాడు. చంద్రన్న చలగాఆ ఉండాలి. మాలాంటి వికలాంగులకు ఇక ఎలాంటి భయం లేదు. ఒక్కగానొక్క కొడుకు దూరంగా ఉన్నాడు. నన్ను ఎవరూ పట్టించుకోరేమో, నన్ను ఎవరూ చూడరేమో అనుకున్నా. అయితే చంద్రబాబు రావడంతోనే మాకు పింఛను పెంచి ఇస్తున్నాడు. ఇక నెలనెలా వచ్చే పింఛనుతో బతుకును చివరి దశలో సంతోషంగా జీవిస్తా.

- అజీమున్నీసా, మైనార్టీకాలనీ, చెన్నూరు

కుటుంబానికి ఆదరువు..



నేను పనిచేయలేను. గతంలో వచ్చే పింఛన్ సరిపోయేది కాదు. ప్రస్తుతం చంద్రబాబు రాగానే రూ.6వేలు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉంది. కుటుంబానికి కొంత సహాయంలా ఉంటుంది. పనిచేయలేని మాలాంటి వారికి చంద్రబాబు పింఛన్ పెంచి ఇవ్వడంపట్ల సంతోషంగా ఉంది.

- షేక్ హుస్సేని, వికలాంగ పింఛన్‌దారుడు, బిడాలమిట్ట, వేంపల్లె మండలం

మనో ధైర్యం వచ్చింది..

చంద్రన్న ప్రభుత్వం మా కుటుంబ అవసరాలకు, ఆరోగ్యం కోసం, వైద్యఖర్చుల కోసం ఇస్తున్న రూ.15వేలు ఎంతో మనోధైర్యం ఇస్తుంది. మూడేళ్ల క్రితం కడపలో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై మంచానికే పరిమితమయ్యాను. అప్పటి నుంచి మా అమ్మ, భార్య నాకు సపర్యలు చేస్తూ కంటికి రెప్పలా చూసుకుంటున్నారు. జగనన్న ప్రభుత్వంలో రూ.5వేలు ఇచ్చేవారు. ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వంలో రూ.15వేలు ఇవ్వడం సంతోషకరం.

- సుంకర మహబూబ్‌బాషా, ఉద్దికట్ట, పోరుమామిళ్ల



ఎంతో ఆనందంగా ఉంది..



నిన్న మొన్నటి వరకు జగన్ ప్రభుత్వంలో వికలాంగులకు రూ.3వేలు వచ్చేది. చంద్రన్న సీఎం కాగానే.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం మా లాంటి వికలాంగులకు రూ.6వేల వరకు పెంచడం సంతోషకరమైన విషయం. ఈ రోజు ఉదయం పెన్షన్ రూ.6వేలు చూసుకుంటుంటే ఎంతో ఆనందంగా ఉంది. చంద్రబాబును ఎప్పుడూ మరువలేం.

- గంగపోగు గురయ్య, బొప్పాపురం, పోరుమామిళ్ల మండలం



ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన పింఛన్ల పంపిణీలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వృద్ధురాలు



కమలాపురంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి



చక్రాయపేటలో ఎన్టీఆర్, చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



మైదుకూరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పుట్టా



ముద్దనూరులో ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో..



పులివెందులలో ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, బీటెక్ రవి ఆధ్వర్యంలో..

ఏయ్.. భయపడ్డారు.. భయపడ్డారు..!

- సర్వసభ్య సమావేశంలో ఏం మాట్లాడకూడదంటూ..
- కార్పొరేటర్లకు మేయర్ సురేశ్‌బాబు హుకుం

కడప, జూలై 1 (ఆంధ్రజ్యోతి): అవును.. ఎమ్మెల్యే ఆర్.మాధవి అంటే కడప వైసీపీ నేతలకు భయం పట్టుకున్నట్లుంది. ఐదేళ్ల వైసీపీ పాలనలో నగరంలో అడ్డగోలుగా భూదందాలు, రోడ్లు, కాల్వలు ఆక్రమించేసి అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేపట్టారు. ఎమ్మెల్యే మాధవి వైసీపీ అక్రమాలపై ఫోకస్ చేశారు. ముఖ్యంగా కార్పొరేషన్‌కు సంబంధించిన అవకతవకలపై దృష్టిపెట్టారు. టౌన్ ప్లానింగ్ అనుమతులు లేకుండానే వైసీపీ కార్యాలయం నిర్మాణం చేపట్టడం, అనుమతులు లేని లేఔట్లు, కట్టడాలను పరిశీలించి, రోడ్లు, కాల్వలు అక్రమించి కట్టేసిన వాటిని పూడ్చేస్తానని ఆమె స్టైల్లో హెచ్చరించి వైసీపీ నేతల్లో గుబులు లేపారు. ఈ నేపథ్యంలో ఈనెల 4న కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మాధవి తొలిసారిగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో మేయర్ సురేశ్‌బాబు అండ్ కోకు భయంపుట్టిస్తుందని అంటున్నారు. ఎందుకంటే సర్వసభ్య సమావేశానికి ముందుగానే సోమవారం సాయంత్రం మేయర్ తన చాంబర్‌లో పలువురు కార్పొరేటర్లతో సమావేశమయ్యారు. విశ్వసనీయ సమాచారం మేరకు "జనరల్ బాడీ మీటింగ్‌లో కార్పొరేటర్లు ఎవరూ వ్యతిరేకంగా మాట్లాడవద్దు. ఎమ్మెల్యే హాజరవుతున్నారు. ఆమె ఏం మాట్లాడతారో తలియదు. అందుకే మీరు ఎవరు మాట్లాడవద్దు" అంటూ హుకుం జారీచేశారు. ఇప్పటికే పలువురు బిల్లుల ప్రస్తావన తీసుకురాగా దాని గురించి తర్వాత మాట్లాడదామని చెప్పినట్లు తెలిసింది. తాను చెప్పిన మాటలను జగన్ పట్టించుకోకపోవడం వలనే పార్టీ ఓడిపోయిందంటూ చెప్పుకొచ్చారంటారు. ఇప్పటికే ప్రతి సర్వసభ్య సమావేశంలో వైసీపీ కార్పొరేటర్లే ప్రజాసమస్యలపై గళం విప్పేవారు. ఇపుడు ఎమ్మెల్యేకు భయపడి మీరు ఎవరు మాట్లాడవద్దు అంటూ మాసార్ చెబుతున్నారంటూ కొందరు కార్పొరేటర్లు చెప్పడం కొసమెరుపు. మొత్తానికి ఎమ్మెల్యే నెలరోజుల్లోపే వైసీపీలో కొందరికి వణుకు పుట్టిస్తున్నారని అంటున్నారు.

ఓపెన్ స్కూలు పరీక్ష ఫలితాలు విడుదల

కడప (ఎడ్యుకేషన్), జూలై 1: ఓపెన్‌స్కూల్ పదో తరగతి, ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయని డీఈవో అనురాధ తెలిపారు. పదో తరగతిలో 61శాతం, ఇంటర్‌లో 73 శాతం మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. పరీక్ష ఫలితాలను ఓపెన్ స్కూలు వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. పదోతరగతికి సంబంధించి జిల్లావ్యాప్తంగా 745 మంది హాజరు కాగా, 460 మంది (61శాతం) ఉత్తీర్ణులయ్యారన్నారు. అలాగే ఇంటర్మీడియట్‌కు సంబంధించి 1,338 మందికి గాను 951 మంది (73 శాతం) ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. పరీక్ష ఫలితాల్లో ఏవైనా సందేహాలుంటే రీవెరిఫికేషన్, రీకౌంటింగ్‌కు సంబంధించి ఈ నెల 13వరకు ఆన్‌లైన్ ద్వారా రుసుం చెల్లించవచ్చని తెలిపారు.

విద్యార్థినులకు అస్వస్థత

- పలువురు ఆసుపత్రిలో చేరిక
- కలుషిత నీరే కారణం అంటున్న అధికారులు

ఖాజీపేట/కడప (సెవన్‌రోడ్స్), జూలై 1: ఖాజీపేట బాలికోన్నత పాఠశాలలో చదవుకుంటున్న విద్యార్థినులు పలువురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వీరిలో కొందరు కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. బాధితుల కథనం మేరకు..

ఖాజీపేట బాలికోన్నత పాఠశాలలో దాదాపు 300 మందికి పైగా విద్యార్థినులు చదువుకుంటున్నారు. వీరిలో కొందరు సమీపంలోని ప్రభుత్వ హాస్టల్‌లో ఉంటున్నారు. సోమవారం మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత పలువురు అస్వస్థతకు గురయ్యారు. ఈ విషయం ప్రధానోపాధ్యాయుడికి ఫిర్యాదు చేసినా ఆయన పట్టించుకోలేదని సమాచారం. చివరకు విద్యార్థినుల తల్లిదండ్రులు వచ్చి వాంతులు, విరేచనాలతో బాధపడుతున్న పిల్లలను చెన్నూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్సకోసం రిమ్స్‌కు తీసుకెళ్లారు. పిల్లలు అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న వెంటనే బాలికోన్నత పాఠశాలను డిప్యూటీ డీఈవో రాజగోపాల్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 45 మందికి జ్వరం, గొంతునొప్పి, విరేచనాలు ఉన్నాయని అన్నారు. అందులో ఐదుగురు మాత్రమే కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారని వారిలో ఇద్దరు డిశ్చార్జి అయ్యారని, ఒకరు మాత్రమే ఐసీయూలో చికిత్స పొందుతున్నారని అన్నారు. స్కూలులో నీరు అపరిశుభ్రంగా ఉందని, నీటి వల్లనే వీరికి ఇబ్బంది ఉండవచ్చని అన్నారు. డీఎంహెచ్‌వో నాగరాజు బాలికోన్నత పాఠశాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్నం ఉడకలేదని, పాఠశాలలో తాగునీరు కలుషితంగా ఉందని విద్యార్థినులు చెప్పారన్నారు. బియ్యం సరిగా లేవని వంటమనిషి చెప్పారన్నారు. పిల్లలకు మంచినీరు అందేలా చూడాలని అధికారులకు సూచించామన్నారు. విద్యార్థినులు నీటిని కాచుకుని తాగాలన్నారు. పిల్లల ఆరోగ్య పరిస్థితిపై రిమ్స్ ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ శ్రీనివాసులు వివరణ ఇస్తూ కలుషిత నీరు, కలుషిత ఆహారం వల్ల ఇలా జరిగిందన్నారు. రెండురోజులు పర్యవేక్షణలో ఉంచుకుని విద్యార్థినులను డిస్‌చార్జి చేస్తామన్నారు.



కడప రిమ్స్‌లోని ఐసీయూలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు



ఖాజీపేటలో అధికారులతో చర్చిస్తున్న డీఎంహెచ్‌వో నాగరాజు

దొంగలు డబ్బు దోచుకున్నారని..
సచివాలయ ఉద్యోగి హైడ్రామా

- పోలీసు అధికారుల విచారణలో డబ్బులు వాడుకున్నట్లు బహిర్గతం
- సస్పెండ్ చేసిన మున్సిపల్ కమిషనర్

ప్రొద్దుటూరు, జూలై 1: ప్రొద్దుటూరు మున్సిపాలిటీలోని 7వ సచివాలయంలో పనిచేస్తున్న అమినిటీస్ సెక్రటరీ మురళీమోహన్ పింఛను డబ్బులు తీసుకువస్తుండగా దొంగలు దాడిచేసి దోచుకున్నారని చెప్పి 108 ద్వారా ఆసుపత్రికి చేరి హైడ్రామా సృష్టించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ సోమవారం మొదలైంది. సచివాలయ ఉద్యోగి మురళీమోహన్ శనివారం పింఛను డబ్బులు తీసుకుని మధ్యలో ఆదివారం రావడంతో ఆన్‌లైన్ గేమ్‌లో ఆ డబ్బులు పెట్టి పోగొట్టుకున్నాడు. దీంతో సోమవారం పింఛన్ల పంపిణీకి డబ్బు తీసుకుని వస్తుండగా దోపిడీ జరిగినట్లు హైడ్రామా ఆడాడు. ఇదివరకే అతడిపై ఆరోపణలు ఉన్న దృష్ట్యా విచారించాలని డీఎస్పీ మురళీధర్‌ను కమిషనర్ రఘునాథరెడ్డి కోరారు. టూటౌన్ సీఐ కరీం, త్రీటౌన్ ఇన్‌చార్జ్ సీఐ యుగంధర్ ఆసుపత్రికి వెళ్లి మురళీమోహన్‌ను విచారించారు. విచారణలో అతను ఆన్‌లైన్‌గేమ్‌లో డబ్బులు పోగొట్టి ఈ దొంగల దాడి డ్రామా ఆడినట్లు గుర్తించారు. దీంతో అతనిపై కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై కలెక్టర్ ఆదేశాలతో మురళీమోహన్‌ను కమిషనర్ సస్పెండ్ చేశారు. కలెక్టర్ ఆదేశాలతో రూ.4లక్షల డబ్బులు ప్రత్యేక ఖాతానుంచి విత్‌డ్రా చేసి ఆ ఏరియా పింఛనుదారులకు పంపిణీ చేశామని కమిషనర్ రఘునాథరెడ్డి తెలిపారు.



దొంగలు దాడిచేశారంటూ ఆసుపత్రిలో ఉన్న సచివాలయ ఉద్యోగి మురళీ మోహన్

పింఛన్లతో ప్రారంభమైన సంక్షేమం

- జగన్‌కు మతిభ్రమించి ఈవీఎంలపై విమర్శ
- గత ప్రభుత్వం మాదిరి కక్షసాధింపు చర్యలు ఉండవు
- జిల్లా అధ్యక్షుడు వాసు, ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి, పులివెందుల ఇన్‌చార్జి బీటెక్ రవి

పులివెందుల టౌన్, జూలై 1: రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమంతో పండగ వాతావరణం నెలకొందని, ప్రతి అవ్వ తాత ముఖాల్లో ఆనందాన్ని చూస్తున్నామని టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి (వాసు), ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి, టీడీపీ పులి వెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బీటెక్ రవి)లు అన్నారు. సోమవారం డీఎస్ రెడ్డి నివాసంలో వారు విలే కరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌డీఏ కూటమి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వం వచ్చిన వెంటనే పింఛన్లను సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అందించడం జరిగిందన్నారు. మొదట పింఛన్‌కు శ్రీకారం చుట్టింది టీడీపీ ప్రభుత్వం అని, అప్పట్లో రూ.30లు ఉండేదని, వైఎస్సార్ రూ.200 చేశారని, మళ్లీ టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే దాన్ని రూ.2000లకు చేశారన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.3000 చేస్తామని ఎన్నికల్లో చెప్పి. ఒకేసారి ఇవ్వకుండా ఏదో భిక్షం ఇస్తున్నట్లు రూ.250 పెంచుతూ పోతూ నాలుగు సంవత్సరాలో రూ.3000 ఇచ్చారన్నారు. కానీ 2024లో ఎన్డీఏ కూటమి ఎన్నికల ప్రచారంలో పింఛన్లు రూ.4000 చేస్తామని అది కూడా ఏప్రిల్, మే, జూన్ మాసాలు కలిపి ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఆ మాట మేరకు కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ మూడు నెలలు కలిపి మొత్తం రూ.7000లు ఇవ్వడం జరిగిందన్నారు. పింఛన్లతో సంక్షేమం ప్రారంభమైందని.. ఎన్నికలలో చెప్పిన హామీలన్నింటిని త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నెరవేరుస్తారన్నారు. ఐదేళ్లలో అభివృద్ధి, సంక్షేమంతో ఈ ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు ఎన్నో ఇబ్బందులు పడ్డార న్నారు. పులివెందులను ఏమాత్రం అభివృద్ధి చేయ లేదని, ఒక సుందీకరణ తప్ప ఇక్కడేమీ జరగలేదన్నారు. 2024 ఎన్నికల్లో ఇక్కడ ప్రజలు ఆయనకు 60వేల ఓట్లు మెజార్టీతో గెలిపించారన్నారు. కానీ మరింత మేము మంచి చేసే విధంగా పులివెందుల ప్రజల మన్ననలు పొందుతామని.. ప్రజలు ఈసారి సహకరించాలన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతం కాంట్రాక్టర్లు, కౌన్సిలర్లు జగన్ వచ్చినపుడు ఆయన దగ్గరికి వెళ్లి బిల్లులకు సంబంధించి అడుగుతున్నట్లు తెలిసిం దని, వైసీపీ ప్రభుత్వం చేసిన విధంగా టీడీపీ ప్రభుత్వంలో ఆ విధంగా ఉండదన్నారు. టీడీపీ నాయకులు చేసిన పనులకు సంబంధించి బిల్లులు చెల్లించకుండా జగన్ ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు పెట్టిందన్నారు. మా ప్రభుత్వంలో ఆ విధంగా కక్షసాధింపు చర్యలు ఉండవన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కూటమి 164 సీట్లు సాధించడంతో జగన్‌కు మతిభ్రమించిపోయి ఈవీఎంలపై విమర్శ చేస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వంలో భూకబ్జాలు, అరాచకాలు చూసి ప్రజలు ఓటుతో ఆయనకు బుద్ధి చెప్పారన్నారు. గండి క్షేత్రంలో జరిగిన అవినీతిపై విచా రణ జరుగుతుందన్నారు. అలాగే పాడాలో అవినీతి జరిగిన ప్రతి విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థ సారధిరెడ్డి, టీడీపీ నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తూగుట్ల మధు సూదన్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, మాబాషా, భాస్కర్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, మైసూరారెడ్డి, బాబా ఫక్రుద్దీన్, వెంకటేష్, రహంతుల్లా, జనసేన నాయకులు ముని జగదీష్‌బాబు, బాబా, నాగార్జున, అంజి, నాగరాజు, గౌసియ, విశ్వనాథ్ తితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి, పులివెందుల ఇన్‌చార్జి బీటెక్ రవి

ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్‌గా రాజేష్‌కుమార్‌రెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), జూలై 1: వైఎస్‌ఆర్ ఫైన్ ఆర్ట్స్ అండ్ ఆర్కిటెక్చర్ యూనివర్శిటీ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్‌గా ఎస్.రాజేష్‌కుమార్‌రెడ్డిని ఉన్నత విద్యా మండలి నియమిచింది. ఈ మేరకు సోమవారం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. అయనకు సూర్యచారి టబుల్‌ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ ఎం.ప్రభాకర్, గౌరవ సలహాదారు డాక్టర్ పుత్తా జయ ప్రకాశ్‌రెడ్డి సత్కరించారు. ద్రావిడ విశ్వవిద్యాలయం నుంచి డిప్యుటేషన్‌పై డిప్యూటీ రిజిస్ట్రారుగా వచ్చి సేవలందిస్తున్న ఆయనను రిజిస్ట్రారుగా నియమించడం సంతోషదాయకమన్నారు. ప్రభుత్వం మారిన సందర్భంగా జరిగిన పరిణామాల నేపథ్యంలో రాజేష్ కుమార్‌రెడ్డిని ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్‌గా నియమించారు.

10 లోపు డిగ్రీ ఇన్‌స్టంట్ పరీక్షల రుసుం చెల్లించాలి

వైవీయూ పరిధిలోని డిగ్రీ ఇన్‌స్టంట్ పరీక్షలకు విద్యార్థులు ఈనెల 10లోపు ఫీజులు చెల్లించి ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించాలని వైవీయూ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసరు ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. 1,2,3,4 సెమిస్టర్లలో ఒక్కో పేపరు ఐదో సెమిస్టరు అన్ని పేపర్లు రాసుకునే అవకాశం కల్పించామన్నారు. పరీక్ష రుసుం పేపరుకు రూ.2వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

వైవీయూ పీజీ సెమిస్టరు పరీక్షల తనిఖీ



పరీక్షలను తనిఖీ నిర్వహిస్తున్న ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ రఘునాథరెడ్డి

వైవీయూ పీజీ సెమిస్టరు పరీక్షలను ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ప్రిన్సిపల్ ఎస్.రఘునాథరెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేసన్ ప్రొఫెసరు ఈశ్వర్‌రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. పోస్టుగ్రాడ్యుయేషన్ పరీక్షలు ప్రతి నెలా 28 నుంచి నిర్వహిస్తున్నారు. పలువురు విద్యార్థుల హాల్‌టికెట్లను ఆయన పరిశీలించారు.

వైవీయూ అభివృద్ధికి సహకరించాలి

కడప (ఎర్రముక్కపల్లె), జూలై 1: వైవీయూ అభివృద్ధికి సహకరించాలని వైవీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రారు ప్రొఫెసరు ఎస్.రఘునాథరెడ్డి కోరారు. సోమవారం ఆయన కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైవీయూ అభివృద్ధికి సహకరించాలని కోరగా.. ప్రభుత్వ విధానాల ప్రకారం యూనివర్సిటీ ప్రగతికి పూర్తి సహకారం అంది స్తామన్న హామీతో పాటు, విద్యాసంస్థల అభివృద్ధికి తాము ముందుంటానని చెప్పారన్నారు. అనంతరం టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర నాయకుడు పుత్తాను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రెండు ఆటోలు ఢీ- మహిళ మృతి

- ఇరువురికి తీవ్ర గాయాలు



మృతి చెందిన కరీమున్నీసా

రామాపురం, జూలై 1: మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ ఆంజనేయస్వామి గుడి సమీపంలో ఆదివారం రాత్రి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో పఠాన్ కరీమున్నీసా (82) అనే వృద్ధు రాలు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్రగాయాలైనట్లు ఎస్‌ఐ వీఎల్ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. పోలీసుల వివరాల మేరకు... కడప పట్టణానికి చెందిన పఠాన్ కరీమున్నీసా, పఠాన్ మస్తాన్‌బీ, షావలీలు కలిసి ఆటోలో కడప నుంచి చిన్నమండెంకు వెళ్తుండగా నల్లగుట్టపల్లి పంచాయతీ ఆంజనేయస్వామి గుడి వద్దకు రాగానే ఎదురుగా రాయచోటి వైపు నుంచి రామాపురం వైపు వస్తున్న మరో ఆటో ఢీకొంది. ఈ ప్రమాదంలో కరీమున్నీసా, పఠాన్ మస్తాన్‌బీ, షావలీలకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో కడప రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ కరీమున్నీషా సోమవారం మృతి చెందంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

సికెదిన్నె, జూలై 1: చికిత్స పొందుతూ మహబూబ్‌చాంద్ (17) అనే విద్యార్థి మృతి చెందినట్లు సీకేదిన్నె సీఐ శివశంకర్‌నాయక్ తెలిపారు. సీఐ వివరాల మేరకు పెద్దముడియం మండలం పెద్దపసుపుల గ్రామానికి చెందిన మహబూబ్‌చాంద్ చింతకొమ్మదిన్నె మండలం అంగడివీధిలోని చిన్నమ్మ జమాల్‌బీ వద్ద ఉంటూ చదువుకుంటూ ఉండేదని, ప్రస్తుతం ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ చదువుతుండగా ఇంటర్ సప్లిమెంటరీలో ఫెయిల్ కావడంతో తల్లిదండ్రులు మందలించారు. దీంతో మనస్థాపానికి గురై ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఐరన్ మాత్రలు వేసుకోవడంతో అస్వస్థతకు గురైంది. చికిత్స కోసం వేలూరు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందిందన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

21 మిల్టరీ మద్యం బాటిళ్లు స్వాధీనం

ముద్దనూరు జూలై 1 : మండల పరిధి పులివెందుల రోడ్డులోని చిన్నదుద్యాల క్రాస్ వద్ద అక్రమంగా మిల్టరీ మద్యం బాటిళ్లు తరలిస్తూ పట్టుబడిన ఇద్దరు వ్యక్తులపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్‌సీఐ గడ్డం నాయుడు తెలిపారు. సీఐ సమాచారం మేరకు వివరాలు...బెంగళూరు నుంచి బస్సులో ఇద్దరు వ్యక్తులు గత నెల 29వ తేదీ 21 అక్రమంగామిల్టరీ మద్యం బాటిళ్లు తరలిస్తున్నారు. రాబడిన సమాచారం మేరకు దాడి చేసి తనిఖీ చేయగా తాడిపత్రికి చెందిన వసుందరరెడ్డి వద్ద 10 బాటిళ్లు, నల్లబల్లె గ్రామానికి చెందిన రాజశేఖర్‌రెడ్డి వద్ద నుంచి 11 మద్యం బాటిళ్లుస్వాధీనం చేసుకొని ఇరువురి పై కేసు నమోదు చేసి, స్టేషన్ బెయిల్ ఇచ్చినట్లు సీఐ తెలిపారు. అయితే సోమవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో మిల్టరీ అక్రమ మద్యం బాటిళ్ల పట్టివేత కథనం రావడంతో స్పందించారు. 80 మిల్టరీ అక్రమ మద్యం బాటిళ్లు కాదని.. 21 మాత్రమే పట్టుబడినట్లు సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి



మృతి చెందిన ఉపాధ్యాయుడు బాలక్రిష్ణ, బాలక్రిష్ణ (ఫైల్‌ఫొటో)

బద్వేలుటౌన్, జూలై 1: బద్వేలు పట్టణ పరిధిలోని కుమ్మరికొట్టాల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు గొడ్లవీటి బాలక్రిష్ణ(49) అక్కడిక్కడే మృతి చెందాడు. బంధువుల వివరాల మేరకు.. మృతుడు గొడ్లవీటి బాలక్రిష్ణ సురేంద్రనగర్‌లో నివాసం ఉంటూ బ్రహ్మంగారిమఠం మండలం పెద్దిరాజుపల్లెలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తుండేవాడు. సోమవారం విధులు పూర్తి చేసుకొని ఇంటికి వచ్చిన అనంతరం పాలకోసం రోడ్డుపై నడిచివెళుతుండగా టాటా ఏస్ వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే స్థానికులు కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడు బాలక్రిష్ణకు భార్య గీతా విజయలక్ష్మి, కుమార్తె కావ్యశ్రీ, కుమారులు యోగేశ్వర్, రాజ్‌కుమార్‌లు సంతానం కలరు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు బద్వేలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాల విద్యార్థినుల ప్రతిభ

- జాతీయ, అంతర్జాతీయ యూనివర్సిటీల్లో ప్రవేశం



ప్రతిభ చూపిన విద్యార్థినులు చింతా శ్రీలేఖ, కోనప్పగారి చైతన్య

పులివెందుల రూరల్, జూలై 1: పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళా శాల విద్యార్థినులు ఉత్త మ ప్రతిభ చూపి జాతీ య, అంతర్జాతీయ యూని వర్సిటీల్లో ప్రవేశం పొందా రని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎంఎస్ బేగ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కళాశా లలో నాల్గవ సంవత్సరం విద్యా ర్థిని చింతా శ్రీలేఖ ఆంధ్రప్రదేశ్ పీజీసెట్ ఫుడ్ టెక్నాలజీ విభాగంలో రాష్ట్రం లోనే ప్రథమ ర్యాంకు సాధించిందన్నారు. అలాగే ఆల్ ఇండియా గేట్ (గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్) టెస్ట్‌లో ఉత్తమ ర్యాంకు సంపాదించి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్‌ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐసీటీ) ముంబైలో మెరిట్ ఆధారంగా సీటు పొందిందన్నారు. వివిధ రాష్ట్రాల వ్యవ సాయ యూనివర్సిటీల మధ్య జోనల్ లెవెల్లో నిర్వహించిన ఉపన్యాస పోటీలలో రెండోస్థానం పొంది తద్వారా జాతీయంగా అగ్రికల్చర్ సైన్స్ కాంగ్రెస్, కేరళలో నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో యూనవర్సిటీ తరపున పాల్గొందన్నారు. అలాగే నాల్గవ సంవత్సరం మరో విద్యార్థిని కోనప్పగారి చైతన్య విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు జీఆర్ఈ, టోఫెల్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ జార్జియాలో ఎంఎస్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చదివేందుకు సీటు పొందిందన్నారు.

దివ్యాంగులకు చేయూతను అందిద్దాం : డీఈవో



దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

రాయచోటిటౌన్, జూలై 1: దివ్యాంగులను చిన్నచూపు చూడకుండా వారిని ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారని జిల్లా విద్యాశాఖ అధికారి శివప్రకాశ్‌రెడ్డి తెలి పారు. సోమవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా సమ్మిళిత విద్య సమన్వయకర్త జనార్ధన్ ఆధ్వర్యంలో 6 నుంచి 18 ఏళ్ల లోపు దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాలు (పరికరాలు) పంపిణీ కోసం నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి, సుండుపల్లె, వీరబల్లి, రామాపురం, సంబేపల్లె, చిన్నమండెం, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె మండలాల్లోని దాదాపుగా వంద మందికిపైగా దివ్యాంగ పిల్లలకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించామన్నారు. నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకున్న ప్రతి పిల్లవానికి అవసరమయ్యే వీల్‌ఛైర్, సీపీఛైర్, ట్రైసైకిల్, వినికిడి యంత్రాలు, రొలేటర్స్ ఇతరత్ర పరికరాలను ఉచితంగా అందజేస్తామని తెలిపారు. ప్రతి మండలంలోనూ దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక విద్యను అందించేందుకు భవిత కేంద్రాలు ఉన్నాయని, దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలను భవిత కేంద్రాల్లో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ఈ నిర్ధారణ శిబిరంలో ఈఎన్టీ వైద్యు లు ఏఆర్ నరసింహారావు, ఆర్థో వైద్యులు రాజఅహ్మద్, ఆడియాలజిస్ట్ త్రిలోక్య, జనరల్ వైద్యులు రామరాజు, ఫిజియోథెరపిస్ట్ రమేశ్‌కుమార్ పాల్గొన్నారు.

కొత్త నేర చట్టాలతో ప్రజల హక్కులకు విఘాతం

- భారత న్యాయవాదులు సంఘం



కొత్త చట్టాలకు వ్యతిరేకంగా అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

రాయచోటిటౌన్, జూలై 1: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నేరచట్టాలు ప్రజల హక్కులను హరించే విధంగా ఉన్నాయని.. వాటి అమలు తక్షణం ఆపివేయాలని భారత న్యాయవాదుల సంఘం ఉమ్మడి కడప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్, రాయచోటి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.రెడ్డెయ్యలు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నేరచట్టాలను జూలై 1 నుంచి అమలు చేస్తున్న సందర్భంగా వారు అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా తీసుకొచ్చిన చట్టాలు ఏవైనప్పటికీ అప్పటి వరకు ఉన్న చట్టాల కంటే మెరుగ్గా ఉండాలి కానీ కొత్త నేర చట్టాలు ప్రజలు జీవించే హక్కును కాలరాసే విధంగా ఉన్నాయని, ఈచట్టాలను అమలు తక్షణం ఆపేయాలని వారు డిమాండ్ చేశారు. 95 శాతం వరకు పాత సెక్షన్లను నెంబర్లు మార్చడం ఐపీసీ, సీఆర్ పీసీ, ఎవిడెన్స్ యాక్ట్‌లకు దేశ ప్రజలందరికీ సంబంధం లేని భాషలో పేర్లు పెట్టి గందరగోళ పరిచే విధంగా ఉన్నాయని, వీటిని అర్థం చేసుకోవడానికి మరో 20 సంవత్సరాలు పట్టే అవకాశం ఉందన్నారు. నిపుణులతో కానీ పార్లమెంటులో గానీ సరైన పద్ధతిలో చర్చించకుండానే చట్టాలను తయారు చేశారన్నారు. నేరాన్ని బట్టి శిక్షను ఖరారు చేసే న్యాయవ్యవస్థ విచక్షణ అధికారాన్ని కొత్త నేర చట్టం తొలగించిందని, దీన్ని బట్టి న్యాయ వ్యవస్థపై ఆధిపత్యాన్ని చలాయించడం కోసమేనని ఈ చట్టాన్ని తీసుకొచ్చారని వారన్నారు. కార్యక్రమంలో రాయచోటి బార్ అసోషియేషన్ సహాయ కార్యదర్శి డి. నాగముని, సీనియర్ న్యాయవాదులు రాజ్‌కుమార్‌రాజు, ఆనంద్‌కుమార్, ధనుంజయ్‌కుమార్, కృష్ణయ్య, హుమయూన్‌బాషా, ప్రజా సంఘాల నాయకులు రామాంజనేయులు, అక్బర్‌అలీ, పామయ్య తదితరులు న్యాయవాదులకు మద్దతుగా పాల్గొన్నారు.

సంకేపల్లి బ్రిడ్జి పూర్తి చేసి 10 గ్రామాల సమస్య తీరుస్తాం..



సంకేపల్లి వద్ద ఆగిన బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డి

కొండాపురం, జూలై 1: మండలంలోని సంకేపల్లి బ్రిడ్జి పూర్తి చేసి పెన్నానది ఆవలివైపున ఉన్న 10 గ్రామాల ప్రజల సమస్యలను తీరుస్తామని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తెలిపారు. గతంలో తాను శంకుస్థాపన చేసి ఆగిపోయిన బ్రిడ్జి నిర్మాణ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. సుమారు రూ.39 కోట్లతో తాను మంత్రిగా ఉన్నప్పుడు బ్రిడ్జి పను లనకు శంకుస్థాపన చేశానన్నారు. అయితే గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం ఈ బ్రిడ్జి పనులను నిలిపివేసిందన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే పెన్నానది ఆవలి గ్రామాల రాకపోకలకు మార్గం సులభం అవుతుందన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడం వల్ల గండికోట బ్యాక్‌వాటర్ ఉన్నపుడు గాని, పెన్నా నీటితో గాని ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉందన్నారు. దీంతో చుట్టూ 80 కిలోమీటర్లు తాడిపత్రి మీదుగా రావాల్సి వస్తుందని, వెంటనే బ్రిడ్జి పనులు చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షా సమా వేశం నిర్వహించి.. నీటి సమస్య తలెత్తకుండా తగిన కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఆర్డీవో శ్రీనివాసులు, డీఎల్‌డీవో సుబ్రమణ్యం, ఎంపీడీవో నాగప్రసాద్, తహ సీల్దార్ శ్రీనివాసులు ఎమ్మెల్యే సోదరుడు శివనారాయణరెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

అంతర్జాతీయస్థాయి చెస్ రేటింగ్స్‌లో కడప చిన్నారికి మెరుగైన రేటింగ్



కడప (స్పోర్ట్స్) జులై 1: అంతర్జాతీయస్థాయి చెస్ టోర్నమెంట్ రేటింగ్స్‌లో కడప ఎన్‌జీవో కాలనీకి చెందిన చిన్నారి చెస్ క్రీడాకారిణి పసుపులేటి చిన్మయి (10) రేటింగ్ దక్కించుకుంది. ఇటీవల వెస్ట్‌గోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించిన ఇంటర్‌నేషనల్ ఫైడ్ ఓపెన్ రేటింగ్ చెస్ టోర్నమెంట్‌లో ఇంటర్‌నేషనల్ ప్లేయర్స్‌తో చిన్మయి పోటీపడి పది పాయింట్లకు ఐదున్నర పాయింట్లు సాధించి 1523 రేటింగ్ దక్కించుకుంది. ఇందుకు ప్రధానంగా కోచ్ అరుణ్‌కుమార్ సహకారంతో సాధ్యమయిందని చిన్నారి తల్లిదండ్రులు ఉమా మహేష్‌బాబు, శ్రీలక్ష్మి వెల్లడించారు.

కుక్కల దాడిలో జింకకు గాయాలు

తంబళ్లపల్లె, జూలై 1: జింకపై కుక్కలు దాడి చేసి గాయపరిచిన సంఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు...తంబళ్లపల్లె మండల కేంద్రానికి సమీపంలోని చేలూరివాండ్లపల్లె పొలాల్లోకి సోమవారం సాయంత్రం ఓ జింక వచ్చింది. దాన్ని పసిగట్టిన కుక్కలు తరుముకుని గాయపరిచాయి. ఈ విషయాన్ని గమనించిన స్థానిక టీడీపీ నాయకుడు పురుషోత్తం, గ్రామస్తులు జింకను కుక్కల బారి నుంచి రక్షించి తంబళ్లపల్లె ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి వెంకట్రామయ్యకు సమాచారం ఇచ్చారు. వెంటనే వెంకట్రామయ్య పశువైద్యుడు కిరణ్ ద్వారా జింకకు చికిత్సలు అందించారు. అనంతరం గ్రామస్థులు జింకను అటవీశాఖాధికారులకు అప్పగించినట్లు తెలిపారు.

రేపు బాలికల ఫుట్‌బాల్ జట్ల ఎంపిక

మదనపల్లె టౌన్, జూలై 1: అన్నమయ్య జిల్లా బాలికల ఫుట్‌బాల్ జట్లను మదనపల్లె మండలం పోతబోలు వేద పాఠశాలలో బుధవారం ఎంపిక చేయ నున్నట్లు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ సభ్యులు దిలీప్‌కుమార్, మురళీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి జూని యర్ బాలికలు, సబ్ జూనియర్ బాలికల ఫుట్‌బాల్ జట్లు ఎంపిక చేస్తామ న్నారు. ఈ ఎంపిక కార్యక్రమానికి హాజరయ్యే క్రీడాకారిణులు వారి ఆధార్‌కార్డు, పుట్టినరోజు సర్టిఫికెట్ తప్పని సరిగా తీసుకురావాలన్నారు.

పాడా ఇన్‌చార్జి ఓఎస్డీగా కె.వెంకటరావు




పులివెందుల, జూలై 1: పులివెందుల అర్బన్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (పాడా) ఇన్‌చార్జి ఓఎస్డీగా కె.వెంకటరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఓఎస్డీ అనిల్ కుమార్‌రెడ్డి బదిలీ కాగా ఆయన విజయవాడలోని జేఏడీలో రిపోర్ట్ చేశారు. ఇన్‌చార్జి ఓఎస్డీగా బాధ్యతలు చేపట్టిన వెంకటరావు కడపలోని చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్‌గా కొన సాగుతున్నారు. పాడా ఓఎస్డీగా అదనపు బాధ్యతలు అప్పగిం చారు. కార్యక్రమంలో పాడా ఏఓ రామాంజనేయరెడ్డి, అకౌంటెంట్ నీలకంఠారెడ్డి, నూతన ఓఎస్డీకి సాదర స్వాగతం పలికారు.

జీజీహెచ్‌లో ఘనంగా డాక్టర్స్ డే



డాక్టర్స్‌డే సందర్భంగా కేక్ కటింగ్ చేస్తున్న వైద్యులు

కడప (సెవెన్‌రోడ్స్), జూలై 1 : కడప నగర పరిధిలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సోమవారం డాక్టర్స్‌డే నిర్వహించారు. వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేఖ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సురేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా సురేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, వెల కట్టలేనిదని, మరో వృత్తితో పోల్చ లేనిది అన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంవో డాక్టర్ రాజేశ్వరి, హెచ్ ఓడీ డాక్టర్ యాదవేంద్రరెడ్డి, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.





కడప నగరంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాధవి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి



పెద్దపుత్త గ్రామంలో పింఛను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



వేములలో పింఛన్లను పంపిణీ చేస్తున్న రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు పార్థసారథిరెడ్డి

సంక్షేమం అండగా.. ఆనందం నిండుగా..

● చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం ● అవ్వతాతల ముఖాల్లో అవధుల్లేని ఆనందం ● కార్పొరేషన్ పరిధిలో 93 శాతం పంపిణీ



కడప నగరంలో పింఛన్లను పంపిణీ చేస్తున్న శివకొండారెడ్డి



పింఛన్లు పంపిణీ చేస్తున్న గోవర్ధనరెడ్డి



పింఛన్లు పంపిణీ చేస్తున్న ప్రభాకర్

కడప (ఎర్రముక్కపల్లె), జూలై 1 : అవ్వతాతలు, దివ్యాంగులకు ఇచ్చిన మాటను సీఎం చంద్రబాబునాయుడు నిలబెట్టుకున్నారు. రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛను రూ.3వేల నుంచి రూ.4వేలు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ మేరకు జూలై 1తేదీన పెంచిన పింఛన్లు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఉదయం 5గంటలకే కడప నగరపాలక సంస్థ పరిధిలో అలంఖాన్‌పల్లెలో ఎమ్మెల్యే మాధవి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి, కడప కమిషనరు ప్రవీణ్‌చంద్ పించన్ల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి అవ్వతాతలకు పింఛన్లను అందించి వారి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. కార్పొరేషన్ పరిధిలో 101 సచివాలయాలుండగా 28,636 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరికి రూ.19,65,024వేలు పింఛను డబ్బులు మంజూరయ్యాయి. కడప నగర కార్పొరేషన్ పరిధిలో సాయంత్రం 4 వరకు 93 శాతం మంది లబ్ధిదారులకు పింఛన్లు అందించారు. 28,636 మందికిగాను 26635 మందికి రూ.18,28, 010వేలు పెన్షన్ డబ్బులను పంపిణీ చేశారు.

మాట నిలుపుకున్నారు: ఎమ్మెల్యే మాధవీరెడ్డి

పింఛన్ల పంపిణీతో నియోజక వర్గంలో పండుగ వాతావరణం నెలకొందని కడప ఎమ్మెల్యే మాధవి తెలిపారు. సోమవారం ఉదయం 5 గంటలకే అలంఖాన్‌పల్లెలో ఆమె పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. బడుగు, బలహీన వర్గాలు వృద్ధులు, వితంతువులు దివ్యాంగులకు రూ.4వేలు పింఛను అందజేస్తున్నట్లు తెలిపారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. నగర టీడీపీ అధ్యక్షుడు శివకొండారెడ్డి ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు. వెంక టరమణ, కార్యకర్తలు పాల్గొన్నారు. కడప నగరం ఎర్రముక్కపల్లె టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.గోవర్ధన రెడ్డి ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు. రామరాజుపల్లె సుధాకర్‌యాదవ్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. 20వ డివిజన్ రాజీవ్ పార్కు సమీపంలో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేశ్ ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు. నరసింహా రెడ్డి, నంద్యాల వేణుగోపాల్, గాయత్రి, ఫరీద్ పాల్గొన్నారు.

కడప(రూరల్): కడప కార్పొరేషన్‌లో విలీనమైన బాకరాపేట, ప్రొఫెసర్స్‌కాలనీ, సాయిప్రతాప్‌నగర్, జె.వి.నగర్, స్వామినగర్ ప్రాంతాలలో మాజీ సర్పంచ్, సహకార సొసైటీ మాజీ అధ్యక్షుడు పొన్నేలు సుబ్బిరెడ్డి, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు రహమాన్, నాయకుడు నాగేశ్వర్‌రెడ్డి పించ న్లను అందజేశారు. టీడీపీ నాయకులు కమాల్, బాషా, చంద్రారెడ్డి, భయారెడ్డి, రమణ, రామసుబ్బయ్య, హరినాధరెడ్డి, నరసింహులు, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

కడప (నాగరాజుపేట): గౌస్‌నగర్‌లోని 27వ డివిజన్ పరిధిలో అమానుల్లా, పఠాన్ ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో టీడీపీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్య క్షుడు జిలానీ బాషా పింఛను పంపిణీ చేశారు. మహ్మద్‌షా, ఫైరోజ్, ఉస్మాన్ పాల్గొన్నారు.

కడప (మారుతీనగర్): 9వ డివిజన్‌లో బీజేపీ ఇన్‌చార్జ్ బత్తల పవన్‌కుమార్ ఇంటింటికీ వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు కార్యక్రమంలో టీడీపీ ఇన్‌చార్జ్ అమీ ర్‌బాషా, నాయకులు బాలయ్య, పి. శ్రీను, గంగాధర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. 13వ డివిజన్‌లో టీడీపీ ఇన్‌చార్జ్ చిట్టిబోయిన సుబ్బరాయుడు పింఛన్లు పంపిణీ చేశారు. మహిళా నాయకురాలు బాబాబీ నాయకులు రామకృష్ణారెడ్డి, శివ, సచివాలయసిబ్బంది శాంతి, తదితరులు పాల్గొన్నారు.

మాట తప్పని నేత చంద్రబాబు: ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి

కమలాపురం రూరల్ : మాట తప్పని నేత చంద్రబాబు అని ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి అన్నారు. కమలాపురంలోని ఇందిరమ్మకాలనీలో సచివాలయ సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అవ్వతాతల కు రూ.7వేలు, దివ్యాంగులకు రూ.6వేలు పంపిణీ చేస్తున్నామన్నారు. టీడీపీ నాయకులు ఖాదర్ బాషా, కంకర సుబ్బారెడ్డి, దివాకర్‌రెడ్డి, జంపాల నరసింహారెడ్డి, ఎల్లారెడ్డి, పల్లె రామసుబ్బారెడ్డి, ధర్మారెడ్డి, బోయిల శంకర్‌రెడ్డి, ఎన్టీ ఆర్ రమణ, చిన్న సుబ్బారెడ్డి, దాది రామయ్య, చెన్నకృష్ణరెడ్డి, న్యాయవాది రవీంద్ర ప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, నబీరసూల్, రెడ్డికరీం, రామ కృష్ణరెడ్డి, పుల్లారెడ్డి, బీసీ కృష్ణయ్య, సుబ్బారావు, నాగేంద్ర రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, కొండాయపల్లె మహేశ్వర్‌రెడ్డి, లేటపల్లె జనార్ద న్‌రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పింఛనుదారులు పాల్గొన్నారు.

వల్లూరు: మండల పరిధిలోని పెద్ద పుత్త గ్రామంలో ఎమ్మెల్యే పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తాను ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ చిన్న అవసరం వచ్చినా తనను సంప్రదించ వచ్చన్నారు. యువనేత పుత్తా లక్ష్మిరెడ్డి, తహసీల్దారు అమర్ నాథ్, ఎంపీడీఓ విజయభాస్కర్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ జయ సుబ్బారెడ్డి, రాఘవరెడ్డి, సూర్య సుబ్బారెడ్డి, లక్ష్మినారాయణ, వెంకట్రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి మిఠాయిలు పంపిణీ చేశారు.

పెండ్లిమర్రి: మండలంలోని వెల్లటూరు గ్రామంలో ఎమ్మెల్యే పింఛన్లు పంపిణీ చేశారు. మొదటిసారి మండలానికి వస్తున్న సందర్భంగా ఆయనకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన వెల్లటూరులోని చెన్నకేశవ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. మండల నాయకులు మైన్స్ నాగ మల్లారెడ్డి, మహిళా నాయకురాలు అంజని ఆధ్వర్యంలో పింఛన్లు పంపి ణీ చేశారు. తహసీల్దార్ చంద్రశేఖర్‌వర్మ, ఎపీడీవో జగన్ మోహన్‌రెడ్డి, యువనేత పుత్తా లక్ష్మిరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు గంగిరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి కిషోర్‌రెడ్డి, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి చంద్ర ఓబుల్‌రెడ్డి, టీడీపీ నాయకులు సాంబశివారెడ్డి, సురేంద్రరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, నరసింహారెడ్డి, మైనూరారెడ్డి, డీలర్ చంద్ర, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లె: మండలంలోని పాయసంపల్లెలో పింఛన్ల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వరాయసాగర్ ద్వారా సాగు, తాగునీరు అందిస్తామన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు విజయభాస్కర్‌రడ్డి, మాజీ సర్పంచు వెంకటరమణారెడ్డి, మండల టీడీపీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, మాజీ సర్పంచునాగయ్య, నాగిరెడ్డి, అలిదెన సర్పంచు పెద్ద ఓబు లేసు, శివమారుతిరెడ్డి, మండల టీడీపీ రైతు సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఇందుకూరు నాగార్జునరెడ్డి, మాజీ సంగమేశ్వ రాలయం చైర్మన్ మురళీమోహన్‌రెడ్డి, ఎన్.పాలగిరి గోపీనాథ్‌రెడ్డి, మొయిళ్లచెరువు తిరుమలరెడ్డి, గంగిరెడ్డిపల్లె పోలీస్ రాజా, సంగాపల్లె లక్ష్మిరెడ్డి, వెంకటాపురం వీరయ్య, ఈర్లపల్లె శేఖర్‌రెడ్డి, కీర్తిపల్లె అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సికెదిన్నె: కార్పొరేషన్‌లో విలీనమైన ఇందిరానగర్‌లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అల్పాహారం అందించి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఫొటోలకు పాలతో అభిషేకం చేశారు. కార్యక్రమంలో యువ నాయకులు పుత్తా లక్ష్మిరెడ్డి, టీడీపీ నాయకులు కృష్ణారెడ్డి, మోహన్‌బాబు, పీరుప్రసాద్, నాగేంద్రరెడ్డి, శంకర్‌రెడ్డి, రాజారావు, నజీర్, మహేష్, వర్మ, గోపాల్, సుబ్బిరెడ్డి, ఏటూరు రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరు :. చెన్నూరు మైనార్టీ కాలనీ తూర్పు హరిజనవాడ ప్రాంతాల్లో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఎమ్మెల్యే పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు హారతులు ఇవ్వడంతో పాటు ఎన్టీఆర్, చంద్ర బాబు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో తెల్లవారుజామున 4 గంటలకు 77మంది సిబ్బంది పంపిణీ ప్రారంభించి, రాత్రి 7 వరకు 96 శాతం పూర్తి చేశారు. మండల టీడీపీ కన్వీనరు విజయభాస్కర్‌రెడ్డి, మైనార్టీ నేత షబ్బీర్‌హుసేన్, టీడీపీ సీనియర్ నేతలు మల్లికార్జునరెడ్డి, ఇందిరెడ్డి శివారెడ్డి, ఆకుల ప్రసాద్‌బాబు, ఆకుల చలపతి, యువనేతలు సుదర్శన్, ఆవుల పవన్, పొట్టిపాటి ప్రతాప్ రెడ్డి, రామనపల్లెలో క్లస్టర్ ఇన్‌చార్జి బుజ్జన్న, మాజీ సర్పంచ్ శ్రీలక్ష్మి, కొండ పేటలో మాజీ సర్పంచ్‌లు మోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, బలసింగాయపల్లెలో లేబాక శివారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, మండల మాజీ ఉపాధ్యక్షుడు ఎల్.నారాయణరెడ్డి, ముండ్లపల్లెలో అల్లాడు రాజశేఖర్‌రెడ్డి, మైనార్టీ నేతలు సుభాని, కరీం, ఉప్పరపల్లెలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రామకోటిరెడ్డి ఆధ్వర్యంలో డీఆర్‌డీఏ పీడీ ఆనంద్‌నాయక్, గుగ్గిళ్ల చాణక్య పాల్గొన్నారు.

సంక్షేమం..అభివృద్ధి రెండు కళ్లు

పులివెందుల/పులివెందుల టౌన్/ చక్రాయపేట/ వేంపల్లె/ వేముల/ లింగాల/ సింహాద్రిపురం:: ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడుకు సంక్షేమం-అభివృద్ధి రెండు కళ్ల అని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి అన్నారు. సోమవారం నియోజక వర్గంలోని సింహాద్రిపురం, పులివెందుల, లింగాల మండలాల్లో ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకంచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి, పెద్దఎత్తున టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

చక్రాయపేటలో: మండలంలోని పలు గ్రామాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు మహేశ్వర రెడ్డి పించన్ పంపిణీ చేశారు. ముందుగా ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు చిత్రపటాలకు పాలతో అభిషేకం చేశారు. రామాంజులరెడ్డి, ఆంజనే యులు, సురభి ఉపసర్పంచు సుబ్బరామయ్య, టీడీపీ ఉపాధ్యక్షుడు తుపాకుల చంద్ర, జిల్లా కార్యవర్గ స భ్యుడు పట్టెం అశోక్, దేవస్థానం మాజీసభ్యుడు చంద్ర, అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో: వేంపల్లె ప్రియాతోటలో టీడీపీ మండల పరిశీలకుడు అజ్జుగట్టు రఘునాథ రెడ్డి, ఎంపీడీఓ దివిజ, మండల కన్వీనర్ మునిరెడ్డి, ఉపాధ్యక్షుడు భద్ర, జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి జయరామిరెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్, జిల్లా వక్ఫ్‌బోర్డు మాజీ డైరెక్టర్ దర్బార్, ఎద్దుల శేషారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. నందిపల్లెలో షబ్బీర్, జిల్లా ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి, మాజీ సర్పంచు వీరలింగేశ్వరరెడ్డి పింఛన్లను పంపిణీ చేశారు. పట్టణ అధ్యక్షులు ఆర్వీ రమేష్, ఈఓ సుబ్బారెడ్డి, రజనీకాంత్ రెడ్డి, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

వేములలో: మండల కేంద్రంలో రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి ఆధ్వర్యంలో పింఛన్లను పంపిణీ చేశారు. ముందుగా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షు డు బ్రహ్మయ్య, క్లస్టర్ ఇన్‌చార్జి భాస్కర్‌రెడ్డి, మాజీ ఉపాధ్యక్షుడు వడ్డారపు ఓబయ్య, యూనిట్ ఇన్‌చార్జి శివరాం, సత్యమా రెడ్డి, ఓబుల్‌రెడ్డియాదవ్, షాలిన్‌ఖాన్, విశ్వేశ్వర్ రెడ్డి, చంటి, సోమశేఖర్‌రెడ్డి, ధనుంజయ, శివ, భైరవ కొండయ్య, రమణారెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సింహాద్రిపురం బీసీ కాలనీలో మారెడ్డి రవీంద్ర నాథరెడ్డి (బీటెక్ రవి) పింఛన్ల పంపిణీ ప్రారంభించారు. ముస్లింలకు ఆయన సతీమణి లతారెడ్డి పింఛన్లు పంపిణీ చేశారు. సింహాద్రిపురం ఎస్సీకాలనీ, ఇందిరమ్మ కాలనీల్లో టీడీపీ మండల ఇంచార్జ్ జోగిరెడ్డి, నాయకులు శ్రీధర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి తదితరులుపంపిణీ చేశారు.

తుంగా రమణయ్య ఆధ్వర్యంలో..

కడప (ఎర్రముక్కపల్లె), జూలై 1 :కడప నగరం 7వడివిజన్‌లో తుంగా రమణయ్య, చిన్నబాబు ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ నిర్వహించారు. అవ్వతాతలకు రూ.7వేలు పింఛన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తుం గా కిరణ్, గాజుల ప్రసాద్, టీడీపీ నాయ కులు రెడ్డయ్య పాల్గొన్నారు.



పింఛన్లు అందిస్తున్న జనసేన నేత తుంగా రమణయ్య

సుంకర శ్రీనివాస్ ఆధ్వర్యంలో..

కడప నగరం 5, 7, 46, 48 డివిజన్లలో జనసేన జిల్లా కోఆర్డినేటరు సుంకర శ్రీనివాస్ ఆధ్వర్యంలో పించన్లు పంపిణీ చేశారు. అవ్వతాతలకు పింఛన్లు అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షుడు బోరెడ్డి నాగేంద్ర, నాయకులు మాలే శివ, ఫ్రాన్సిస్, ఆలీ, సాయి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



పింఛన్లు పంపిణీ చేస్తున్న జనసేన జిల్లా కోఆర్డినేటర్ సుంకర శ్రీనివాస్

వికాస్ హరికృష్ణ ఆధ్వర్యంలో..

కడ ప నగరం 45వ డివిజన్ టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరి కృష్ణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. అవ్వతాతలకు పింఛన్లు అందించారు. అలాగే చంద్రబాబు, ఎన్టీఆర్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అనిల్, ఉదయ్, శ్రీను పాల్గొన్నారు.



పింఛన్లు అందిస్తున్న టీడీపీ జిల్లా ప్రధానకార్యదర్శి వికాస్‌హరికృష్ణ

హరిప్రసాద్ ఆధ్వర్యంలో..

కడప నగరంలో టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్ ఆ. ధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పించ న్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అవ్వతాతలకు ఆయన పించన్లను అందించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ సిబ్బంది, నేతలు పాల్గొన్నారు.



పింఛన్లు అందిస్తున్న రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి బి.హరిప్రసాద్



సాయిపేటలో పింఛన్లు పంపిణీ చేస్తున్న సుగవాసి పవన్‌కుమార్, రాజు వెంకటసుబ్బారెడ్డి తదితరులు

భూ కబ్జాలపై ఉద్యమ కార్యాచరణ

కడప (సెవెన్‌రోడ్స్), జూలై 1 : అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా ఆక్రమణలకు పాల్పడిన వైసీపీ నేతల భూకబ్జాలపై త్వరలో ఉద్యమ కార్యాచరణ చేపడతామని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర అన్నారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల జగన్ పాలనలో ఆ పార్టీ నాయకులు విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమించి అమ్ముకుని సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. జిల్లాలో వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వారి బంధువులు వేల ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారని ఆరోపించారు. రెవెన్యూ రికార్డుల్లో లొసుగుల ఆధారంగా తప్పుడు పత్రాలు సృష్టించారన్నారు. ఈ వ్యవహారంలోనే జిల్లాలో శ్రీనివాసరెడ్డి, నందం సుబ్బయ్య శ్రీనివాసులుయాదవ్ హత్యకు గురయ్యారన్నారు. భూకబ్జాలపై అటు పోలీసులకు, ఇటు రెవెన్యూ అధికారులను ప్రజాసంఘాలు హెచ్చరించినా బాధితులు మొరపెట్టుకున్నా పెడచెవిన పెట్టి కబ్జాదారులకు కొమ్ము కాస్తూ అధికారుల చుట్టూ తిరుగుతూ రికార్డులు తారుమారు ప్రయత్నాల్లో ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయన్నారు.

ఎల్‌ఐసీలో ఖాళీలు భర్తీ చేయాలి

కడప (నాగరాజుపేట), జూలై 1 : ఎల్‌ఐసీలో ఖాళీగా ఉన్న 2,700 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని ఉద్యోగుల సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆలవలపాటి రఘునాథరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక డివిజనల్ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసన ప్రదర్శనలో అయన మాట్లాడుతూ ఉద్యోగులపై పనిభారం పెరిగిందని, పాలసీ సేవలను మరింత సంతృప్తికర స్థాయిలో అందించేందుకు నూతన నియామకాల అవసరం ఉందని ఒక వైపు అంగీకరిస్తూనే ఇంత వరకు యాజమాన్యం ఆ దిశలో అడుగులు వేయకపోవడం బాధాకరమన్నారు., అధికారుల స్థాయిలో క్రమం తప్పకుండా రిక్రూట్‌మెంటు జరుగుతోందని గుర్తు చేశారు. 3, 4 తరగతుల సిబ్బంది నియామకాల్లో ఈ నిర్లిప్తత, వివక్ష దేనికని ప్రశ్నించారు. 80 శాతం సిబ్బంది సభ్యులుగా ఉన్న ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్‌కు తక్షణం అధికారిక గుర్తింపునివ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీనియర్ డివిజనల్ మేనేజరు జీకేఆర్‌వీ రవికుమార్‌కు మెమొరాండం సమర్పించామని, దీనినే ఎల్‌ఐసీ చైర్‌పర్సన్‌కు కూడా పంపుతున్నట్లు తెలిపారు. అంతకు ముందు యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవాల్లో భాగంగా డివిజన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీసు సేవల విభాగం మేనేజరు సత్యప్రసాద్ పాల్గొన్నారు. మహిళా కన్వీనరు అమీనా పర్వీన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో యూనియన్ నాయకులు అక్బర్‌బాషా, సుధీకర్, శంకర్‌రావు, పారిజాతమ్మ, రాజు, అయ్యవారురెడ్డి, నజీర్, కుమార్, లీలాలక్ష్మి, జయచంద్ర, అప్పయ్య పాల్గొన్నారు.

నగరంలోని సమస్యలు పరిష్కరించాలి

కడప (సెవెన్‌రోడ్స్), జూలై 1 : నగరంలో నెలకొన్న సమస్యలపై సోమవారం జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కోఆర్డినేటరు, కడప అసెంబ్లీ ఇన్‌చార్జి సుంకర శ్రీనివాస్, కడప మున్సిపల్ కమిషనరుకు వినతిపత్రం అందించారు. కడప నగరంలో పారిశుధ్య పరిరక్షణ, తాగునీరు అందేలా చూడాలని వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ ఉపా ధ్యక్షుడు భరత్‌కుమార్, జనసేన నాయకులు మలేశివ, వ్యక్తిగత కార్యదర్శి ఫ్రాన్సిస్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న సుంకర

మున్సిపల్ కార్మికులకు వ్యక్తిగత రుణాలు ఇవ్వాలి

కడప (నాగరాజుపేట), జూలై 1:వ్యక్తిగత రుణాలు ఇవ్వాలంటూ మున్సిపల్ కార్మికులు సోమవారం ఎస్‌బీఐ ఆర్‌వో ఆ ఫీసు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నగర అధ్యక్షుడు సుంకర రవి మాట్లాడుతూ మున్సిపల్ ఆఫీసులో పని చేస్తున్న దాదాపు 2వేల మంది సిబ్బందికి సంబంధించిన వేతనాలు తదితర లావాదేవీలు ఎస్‌బీఐ ద్వారానే జరుగుతున్నాయన్నారు. ఏడాదిన్నర కాలం నుంచి వ్యక్తిగత రుణాల కోసం మున్సిపల్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మున్సిపల్ కార్మికులకు వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశా రు. కార్యక్రమంలో సుంకర రవి, కంచుపాటితిరుపాల్, ఇత్తడి ప్రకాశ్, సుంక ర కిరణ్‌కుమార్, నాగరాజు, బుజ్జి రమాదేవి పాల్గొన్నారు.



ఎస్‌బీఐ ఎదురుగా ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు, సిబ్బంది

'ప్రధానమంత్రి 15 సూత్రాలు' అమలుచేయాలి

కడప (మారుతీనగర్), జూలై 1: ప్రధానమంత్రి 15 సూత్రాల కార్యక్రమాన్ని కడపలో పకడ్బందీగా అమలుచేయాలని సంఘసేవకుడు సయ్యద్ సలావుద్దీన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు సోమవారం కడప కలెక్టరేట్ చాంబర్‌లో కలెక్టర్ విజయ రామరాజును కలిసి వినతిపత్రం సమర్పించారు. కడప నగరంలో దాదాపు 30 శాతం కంటే ఎక్కువ మంది మైనార్టీలు నివసిస్తున్నారన్నారు. మైనార్టీ జనాభా 25 శాతం కన్నా ఎక్కువగా వున్న ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్లలో హౌస్ ఆఫీసర్‌గా మైనార్టీ వర్గానికి చెందిన వారు ఉండాలన్న నిబంధన మేరకు, కడప నగరంలోని వన్‌టౌన్, టూటౌన్ పోలీస్‌స్టేషన్లలో మైనార్టీ వర్గానికి చెందిన అధికారులను స్టేషన్ హౌస్ ఆఫీసర్లుగా నియమించాలని కోరారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

వీరపునాయునిపల్లె, జూలై 1: మండలంలోని పాయసంపల్లె గ్రామంలో మధ్యాహ్న భోజనాన్ని ప్రొద్దుటూరు డివిజన్ ఉప విద్యాశాఖాధికార కృష్ణప్ప సోమవారం తనిఖీ చేశారు. మెనూ పరిశీలించారు, విద్యార్థులతో మాట్లాడారు. భోజనాన్ని రుచిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యులకు సన్మానం

వేంపల్లెజూలై 1: వైద్యుల దినోత్సవం సందర్భంగా సోమవారం రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ సీనియర్ నేత తులసిరెడ్డి ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, డాక్టర్ వైద్యనాథన్, సుబ్రమణ్యం, సుబ్బారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రఖ్యాత వైద్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న గ్రహీత, పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ బీసీ రాయ్ జ్ఞాపకార్థం 1962 జూలై 1 నుంచి ఆయన జయంతి రోజును జాతీయ వైద్యుల దినంగా భారత ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, అటువంటి ఆరోగ్యాన్ని కాపాడేది వైద్యులని, అందుకే వైద్యులు భగవంతునితో సమానమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉ ండాలి

సికెదిన్నె, జూలై 1: వర్షాకాలంలో వాతావరణ పరిస్థితుల కారణంగా ఈగలు, దోమలు అధికంగా ఉంటాయని, ప్రజలు జాగ్రత్త వహించాలని వైద్యాధికారి రాఘవేంద్ర తెలిపారు. ప్రభుత్వం ఈనెల 1 నుంచి 31వ తేదీ వరకు స్టాప్ డయేరియా కార్యక్రమం ద్వారా ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించామన్నారు. అందులో భాగంగా సోమవారం కమ్మవారిపల్లెలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలి

పులివెందుల టౌన్, జూలై 1 : కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్స్‌గా పనిచేస్తున్న తమను రెగ్యులర్ చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డిని వారు కోరారు. సోమవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఎమ్మెల్సీని కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ లెక్చరర్లు బైరెడ్డి, రమణారెడ్డి, రవి, అంజి, మౌలాలి తదితరులు పాల్గొన్నారు. ఈనెల 10న పులివెందులలో జరగన్న సౌత్ ఇండియన్ జూనియర్ మెన్ అండ్ ఉమన్స్ హాకీ చాంపియన్‌షిప్ టోర్నమెంట్‌కు ఆయనను ఆహ్వానించారు. జిల్లా హాకీ కమిటీసభ్యులు, రాష్ట్ర కార్యదర్శి, స్పోర్ట్ నిర్వాహకులు, తూగుట్ల మధుసూధన్‌రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

పెద్దదర్గా పీఠాధిపతిని కలిసిన ఎమ్మెల్యే

కడప (ఎడ్యుకేషన్), జూలై 1 : కడప నగరం పెద్దదర్గా పీఠాధిపతిని ఎమ్మెల్యే మాధవి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి సోమవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు.పీఠాధిపతి ఆశీస్సులును తీసుకున్నారు. కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర నాయకులు జిలానీ, ఎమ్మెల్యే తనయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న బీజేపీ

4న దేశ వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్

కడప (ఎడ్యుకేషన్), జూలై 1 : విద్యారంగాన్ని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని విద్యార్థి సంఘాలు మండిపడ్డాయి. సోమవారం కడప నగరంలోని ఆర్ట్స్ కాలేజీలో ఈ నెల 4న జరిగే విద్యాసంస్థల బంద్‌కు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నరసింహ, జిల్లా కార్యదర్శి సునీల్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం విద్యారంగాన్ని విచ్ఛిన్నం చేసిందన్నారు.. ఈ నేపథ్యంలో ఈ నెల 4న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న బంద్‌కు విద్యాసంస్థలన్నీ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాజేంద్రప్రసాద్, రాహుల్, ఏఐఎస్ఎఫ్ అఖిరానంద్, శివతేజ పాల్గొన్నారు.

కడప (సెవెన్‌రోడ్స్): విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన కేజీ టు పీజీ విద్యా సంస్థల బంద్ జయప్రదం చేయాలని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి డీఎం ఓబులేసు యాదవ్, ఏబీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు జగన్నాయక్, పీఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీపీ నాగేంద్ర, ఎన్ఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రసన్నకుమార్, టీఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రెడ్డిసాయి పిలుపునిచ్చారు. టీఆర్ఎస్ వైఎఫ్ నేత శ్రీకాంత్, పీఎస్ఎఫ్ నేత ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

బ్రహ్మంగారిమఠం, జూలై 1 : మైదుకూరు నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ, సంక్షేమ పథకాలను అందించడమే తమ లక్ష్యమని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టాసుధాకర్‌యాదవ్ పేర్కొన్నారు. సోమవారం పింఛను పంపిణీ చేసే కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజర య్యారు. అనంతరం స్థానిక విశ్వ బ్రాహ్మణ కల్యాణమండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో అర్హులైన పేదలందరికీ న్యాయం చేస్తామని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. అనంతరం మండల టీడీపీ నాయకులు పుట్టా సుధాకర్‌యాదవ్‌ను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో నిరుపేదల భూముల ఆక్రమణ

జమ్మలమడుగు, జూలై 1: జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయ చాంబర్‌లో సోమవారం బాధిత రైతులు తమ భూమిని వైసీపీ నాయకుడు, అధికారులతో కుమ్మక్కై ఆక్రమించుకుని దౌర్జన్యం చేస్తున్నాడని బాధితులు ఆర్డీవో శ్రీనివాస్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో బాధితులు మాట్లాడుతూ పెద్దముడియం మండలం చిన్నపసుపుల గ్రామ నివాసి అయిన ఎరుకల నారాయణ కుమారుడు నారాయణ ఆర్డీవో ఎదుట వాపోయాడు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతి పత్రం అందించి న్యాయం చేయాలని కోరారు. పెద్దముడియం మండలంలోని చిన్నపసుపుల గ్రామం సర్వే నంబరు 320/2 విస్తీర్ణం 0.94 డీకేటీ భూమిని ప్రభుత్వం ఎస్టీ ఎరుకుల కులస్థులకు కేటాయించిందన్నారు. ఆ భూమిని అగ్రకులస్థుడైన విష్ణువర్ధన్‌రెడ్డి సదరు భూమిని ఆక్రమించుకున్నాడన్నారు. సాగులో ఉన్న భూమిని తాము ప్రొద్దుటూరులో ఉండగా గ్రామంలో వైసీపీ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి మేమే సర్పంచ్ అని చెప్పి ఆక్రమించుకున్నాడన్నారు. తాము అడిగితే తనకు హక్కులు ఉన్నాయని దుర్భాషలాడారన్నారు. అలాగే ఆయనకు సహకరించిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు ఆర్డీవోకు విన్నవించారు.

'నందం సుబ్బయ్య హత్యకేసు సీఐడీకి అప్పగించాలి'

ప్రొద్దుటూరు , జూలై 1 : వైసీపీ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి ఆయన బావమరిది బంగారురెడ్డి, అన్న కిరణ్‌రెడ్డిల భూ, ఇసుక దందాలతో పాటు అక్రమాలపై ప్రశ్నించిన బీసీ నాయకుడు టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి నందం సుబ్బయ్యను అతిదారుణంగా నరికి చంపిన కేసు ఐదేళ్ళ వైసీపీ ప్రభుత్వంలో తొక్కి పెట్టిందని టీడీపీ ప్రభుత్వంలో ఈ కేసు సీఐడీకి అప్పగించాలని నందం అపరాజిత పేర్కొన్నారు. సోమవారం వైఎంఆర్ కాలనీలోని టీడీపీ మాజీ ఇన్‌చార్జ్ ప్రవీణ్‌రెడ్డితో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ హత్యకు సంబంధించి నిందితుల పేర్లు చేర్చాలని నారాలోకేశ్ స్వయంగా ప్రొద్దుటూరుకు వచ్చి ధర్నా చేశారన్నారు. కానీ పోలీసులు వీరి పేర్లు ఎఫ్ఐఆర్‌లో నమోదు చేయలేదన్నారు. ఈ కేసును సీబీఐకి అప్పగించాలని హైకోర్టులో కూడా రిట్ పిటిషన్ వేశామన్నారు.సమావేశంలో నందం సుబ్బయ్య తల్లి లక్ష్మీదేవి పాల్గొన్నారు.

రాచమల్లు మీ వైఫల్యాలపై ఆత్మశోధన చేసుకోండి

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి



మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి

ప్రొద్దుటూరు, జూలై 1 : వైసీపీ దుర్మార్గపు పాలనను ప్రజలు ఎందుకు తిరస్కరించారో మీ వైఫల్యాలు ఏమిటో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఆత్మశోధన చేసుకోకుండా నెలరోజులు తిరగముందే టీడీపీ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత మీకు వుందా అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి విమర్శించారు. సోమవారం టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వలంటీర్లతో బలవంతపు రాజీనామాలు చేయించి వారి కడుపు కొట్టింది మీరు కాదా అని ప్రశ్నించారు. ప్రొద్దుటూరులో టీడీపీ గెలిస్తే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానన్నావు. దానిపై ప్రొద్దుటూరు ప్రజలకు రాచమల్లు ముందు సమాధానం చెప్పాలన్నారు. సమావేశంలో టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, మాజీ హౌస్‌బిల్డింగ్ సొసైటీ చైర్మన్ కామిశెట్టి బాబు ,మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించండి

జమ్మలమడుగు, జూలై 1: ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించాలని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, చైర్‌పర్సన్ శివమ్మ సూచించారు. సోమవారం జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలో 9, 10 వార్డుల గ్రామ సచివాలయం వద్ద అతిసార వ్యాధికి సంబంధించి పోస్టర్ విడుదల చేసి మాట్లాడారు. అనంతరం డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌వో శాంతికళ కార్యక్రమం వద్దకు సందర్శించి ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, కమిషనర్ ప్రమోద్‌కుమార్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, కౌన్సిలర్ బానా శివరామలింగారెడ్డి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

అట్టహాసంగా పింఛన్ల పంపిణీ




ప్రొద్దుటూరులో దివ్యాంగునికి పింఛను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, ఖాజీపేటలో పింఛన్ పంపిణీ చేస్తున్న పుట్టా, డీఎల్

రాజుపాలెం, జూలై 1 : ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 6గంటలకు మండలంలోని అన్ని గ్రామాల్లో మొదలుపెట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు పెన్షన్ రూ.4వేలకు పెంచడంతో పాటు మూడు నెలలకు అదనంగా రూ.3వేలు కలిపి మొత్తం రూ.7వేలను వృద్ధులకు అందించారు. వర్లపాడు గ్రామంలో టీడీపీ నాయకుడు మహేశ్వర్‌రెడ్డి వృద్ధులకు రూ.7వేలు పెన్షన్ అందించారు. అదే విధంగా టంగుటూరులో టీడీపీ నాయకుడు ఖాదర్‌బాషా, కొరపాడులో రామచంద్రారెడ్డి, గోపల్లెలో సుబ్బిరెడ్డి, పగిడాల శ్రీకాంత్‌రెడ్డి, వెలవలిలో జయవీర ప్రతాప్‌రెడ్డి, వివిధ గ్రామాల్లో టీడీపీ నాయకులు పాల్గొని ఈ పెన్షన్ అందించారు. ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో షేక్‌అలీఖాన్ గ్రామాల్లో పర్యటించి పెన్షన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ఎర్రగుంట్ల..పోట్లదుర్తిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను సోమవారం ఉదయం 6గంటలకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సీఎం.సురేష్‌నాయుడు లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీని చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీ ప్రకారం పెంచిన నాలుగువేలతోపాటు మూడు వేలు కలుపుకుని ఏడువేల రూపాయలను పంపిణీచేశారు. పోట్లదుర్తిలో పింఛన్ దారులందరికీ అల్పాహారాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరసింహులు, ఎంపీటీసీ శివప్రతాప్‌రెడ్డి, ఉపసర్పంచి రామునాయుడు, నాయకులు నాగరాజునాయుడు, సుబ్బరాయుడు,జయప్రకాష్‌నాయుడు,మధుసూదన్‌నాయుడు, సుదర్శన్ నాయుడు, రామక్రిష్ణనాయుడు, రమణ, శంకర్, తదితరులుపాల్గొన్నారు.

ఇచ్చిన హామీ నెరవేర్చాం...భూపేశ్‌రెడ్డి..: ఎర్రగుంట్లనగరపంచాయతీలోని ప్రకాష్‌నగర్, రాణీవనం, సుందరయ్యనగర్లలో జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జి సి.భూపేష్‌రెడ్డి స్థానిక నాయకులు, అధికారులతో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కమిషనర్ రామక్రిష్ణయ్య, కూటమి మండల ఇన్‌చార్జి మధుసూదన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ వడ్డమాని వెంకటశివారెడ్డి, టౌన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్,వైస్‌చైర్మెన్లు ఎస్.సూర్యనారాయణరెడ్డి, మల్లుగోపాల్‌రెడ్డి, బయపురెడ్డి, ప్రకాష్‌నగర్‌కు చెందిన ప్రభుదానం, కొండన్న, యోహాన్, రాణీవనం మస్తాన్, భాస్కర్, కొండారెడ్డి, జంగంరెడ్డి, కత్తి ప్రతాప్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి, షరీఫ్, హరిఓబుళరెడ్డి, రాధాక్రిష్ణ, టీచర్‌సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కాగా చిలమకూరులో ఎంపీటీసీ నవీన్‌కుమార్, నాగేశ్వర్‌రెడ్డి, బాలవెంకటరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి మాలేపాడు, టౌన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి శాంతినగర్‌లో నాయకులు పంపిణీ చేశారు.

ముద్దనూరు..:మండలంలో సోమవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి నిర్వహించారు.ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, భూపేశ్‌రెడ్డి పింఛన్ల పంపిణీలో అధికారులతో కలిసి పాల్గొన్నారు. ముద్దనూరులో ఎస్వీగిరి కాలనీలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, మాదన్నగారిపల్లె, వేల్పుచర్ల గ్రామాల్లో భూపేశ్‌రెడ్డి లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.శెట్టివారిపల్లె , దేనేపల్లి గ్రామాల్లో సీఎం చంద్రబాబు, పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. టీడీపీ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

మైలవరం..: ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను సోమవారం మండలంలోని అన్ని గ్రామాల్లో తెల్లవారుజాము నుంచే పంచాయతీకార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పింఛన్లను పంపిణీ చేశారు. దొమ్మరనంద్యాలలో ఉదయం 5 గంటలకే ఎంపీడీవో శంషాద్‌బాను పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. వద్దిరాల పంచాయతీలో టీడీపీ రాష్ట్ర బీసీ ప్రధాన కార్యదర్శి, కొండయ్య, పాపిరెడ్డి, సూర్యపెద్దిరాజు, నరసింహులు, కరమలవారిపల్లిలో సర్పంచ్ పుల్లారెడ్డి, చిన్నకొమెర్లలో కర్నాటి రామాంజనేయరెడ్డి,నవాబుపేటలో సుధాకర్‌రెడ్డి, జనార్థన్‌రెడ్డి, వేపరాలలో బీజేపీ నాయకులు పాములేటి, ఎంపీటీసీ కుమార్, మాజీ సర్పంచ్ కొండయ్యదొడియంభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో, దొమ్మరనంద్యాల గ్రామంలో మహిళలు, సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకాలు చేశారు.

అట్లూరు..:అట్లూరు మండలంలోని వేమలూరు గ్రామం నందు సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను బద్వేలు మాజీ ఎమ్మెల్యే కె.విజయమ్మ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు భోవిళ్ల నందగోపాల్‌రెడ్డి, మంచూరి సూర్యనారాయణరెడ్డి, పాపుదిప్పు మల్లికార్జునరెడ్డి, పి.సుధారాణి, ఆరవ శ్రీనివాసరెడ్డి, పోలిరెడ్డి రెడ్డయ్య, ఎంపీపీ రమాదేవి, అమర్‌నాథరెడ్డి, మన్యం మహేశ్వర్‌రెడ్డి, పాలకొల్లు రామచంద్రారెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, పి.రాధాక్రిష్ణారెడ్డి, చిలిపి క్రిష్ణారెడ్డి, రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

బద్వేలు..: బద్వేలు నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్‌టీఆర్ భరోసా పేరుతో అర్హులైన లబ్ధిదారులకు సచివాలయ సిబ్బందితో ఉదయం 6గంటలకే పెన్షన్ అందజేయడంతో వృద్ధులు, దివ్యాంగుల ముఖాలలో ఆనందం వెల్లివిరుస్తోంది. పెంచి ఇచ్చిన పెన్షన్ మొత్తాన్ని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితేష్‌కుమార్‌రెడ్డిలతో పాటు ఆయా మండల పరిధిలోని గ్రామస్థాయిలోని కూటమి నేతలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

బ్రహ్మంగారిమఠం..: మండల కేంద్రంలోని ఐదు రోడ్ల కూడలి లో మెయిన్‌బజారులో ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను సోమవారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, కాణాల మల్లికార్జునరెడ్డి, ముద్దుక్రిష్ణమనాయుడు, ఎస్ఆర్ శ్రీనివాసులరెడ్డి, సాంబశివారెడ్డి, ముడుమాల పోలిరెడ్డి, లాయర్ పట్టాభి, జయరాం నాయుడు, శివా యాదవ్, సర్పంచ్ నారాయణ, చిలమల నాగయ్య, మేకల సుధాకర్, పెరుగు నాగేంద్ర, పెసల ఈశ్వర్‌రెడ్డి, లింగాలదిన్నె రమణారెడ్డి, సుబ్బిరెడ్డి, రమేశ్, బాలాగౌడ్, బోలా శ్రీను, లక్ష్మీరెడ్డి, వినోద్, ఓబుల్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి, ఎంపీడీవో మల్లేశ్వరప్ప, తహసీల్దార్ శ్రీనివాసులు, డీటీ జాన్సన్ పాల్గొన్నారు.

పెద్దముడియం..: పెద్దముడియంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగింది. ఉదయం 5 నుంచి ఆయా గ్రామాల పరిధిలోని సచివాలయ సిబ్బంది, అధికారులు పెన్షన్ల పంపిణీకి ఏర్పాట్లు చేశారు. మండలంలో అన్నిరకాల పింఛన్లు కలిపి 5199 ఉన్నాయి.

బి.కోడూరు..: నియోజకవర్గ యువ నాయకుడు రితీష్‌కుమార్‌రెడ్డి, రాజుపాలెం ప్రభలవీడు గ్రామాల్లో పాల్గొని వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకుడు ఓ.జయరామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, రమణారెడ్డి, గోడి రమణారెడ్డి,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, దుగ్గిరెడ్డి, రాఘవరెడ్డి, సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి, బాలయ్య, నారాయణరెడ్డి, మద్దిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, తిరుపతిరెడ్డి, సిద్దారెడ్డి, రామసుబ్బారెడ్డి, రామసుబ్బయ్య నరసింహులు పెద్దన్న,గురయ్య, పవన్, కేశవ పాల్గొన్నారు.

కలసపాడు..: కలసపాడు మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఉదయం 6గంటల నుంచి ప్రారంభించారు. సచివాలయ సిబ్బంది, స్థానిక టీడీపీ నాయకులు ఈ కార్యక్రమం నిర్వహించారు. చింతలపల్లెలో టీడీపీ నాయకుడు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రంతు, కలసపాడులో టీడీపీ మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, తెల్లపాడులో మాజీ సర్పంచ్ ఈశ్వర్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఎగువ రామాపురంలో టీడీపీ నాయకులు కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పింఛనుదారులతో పంచుకున్నారు.

కాశినాయన..: మండల వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసాకింద పింఛన్‌ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణం మధ్యసాగింది. ఇందులో భాగంగా బద్వేల్ టీడీపీ యువనేత రితీష్‌రెడ్డి పిట్టిగుంట, సగిలేరు ఒడ్డునున్న వివేకానంద సేవాశ్రమం,మిద్దెల,సావిశెట్టిపల్లె తదితర గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులుబి. రాజశేఖర్‌రెడ్డి, బినరసింహారెడ్డి, బోరెడ్డి అమర్‌నాథరెడ్డి,ఎం.విజయ్‌కుమార్‌రెడ్డి, బి.వెంకట్రామిరెడ్డి (సీడ్స్)హోండా రవీంద్రారెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు రవీంద్రారెడ్డి,పి.పోలిరెడ్డి,కాంట్రాక్టర్ రామసుబ్బారెడ్డి ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండాపురం..: ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మండలంలోని పాతకొండాపురం గ్రామంలో సోమవారం ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. పెన్షన్లను ఎమ్మెల్యేతో పాటు సచివాలయ సిబ్బంది, టీడీపీ,బీజేపీ నాయకులు పాల్గొని పండుగలా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, డీఎల్‌డీవో సుబ్రమణ్యం, ఎంపీడీవో నాగప్రసాద్, శివనారాయణరెడ్డి, నాగేశ్వరరెడ్డి, లావనూరు నారాయణరెడ్డి, నరసింహారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి,ఎంపిటీసీలు లక్ష్మీప్రసన్న, సుకన్య,చంద్రశేఖర్‌రెడ్డి, బాబుల్ రెడ్డి, శంకర్‌రెడ్డి,రామలింగేశ్వరరెడ్డి,రామసుబ్బారెడ్డి, రామాంజుల రెడ్డి,గోరు శెట్టి బాబు,అరుణ్‌కుమార్‌రెడ్డి,బాబుల్‌రెడ్డి,పద్మజ, రామమునిరెడ్డి, దత్తాపురంమాధవరెడ్డి, రాంభూపాల్‌రెడ్డి,పెద్దిరాజు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మైదుకూరు..: సామాజిక పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను అందించారు. పార్టీలకు అతీతంగా ఎవరికైనా అర్హత ఉంటే పింఛన్లు ఇవ్వాలని ఆయన అధికారులను కోరారు. కాగా మండలంలోని జాండ్లవరం లోటీడీపీ నాయకుడు రామచంద్రనాయుడు ఆధ్వర్యంలో చంద్రబాబు, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేపట్టారు. అలాగే పలు ప్రాంతాల్లో టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బందితో కలిసి పింఛన్లను పంపిణీ చేశారు.

బద్వేలుటౌన్..: ఇచ్చినమాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు పెన్షన్ల పంపిణీని ఒకటో తేదీనే పెన్షన్లు పంపిణీ చేయడంతో అవ్వాతాతల ముఖంలో చిరునవ్వులు కన్పించాయని టీడీపీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టీడీపీ యువనేత రితేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం బద్వేలు మునిసిపాలిటీ పరిధిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. నాయకులు వెంగల్‌రెడ్డి, రాగిమాను ప్రతాప్ కుమార్, మిత్తికాయల రమణ, బసవి రమేష్, మురళీ, జహంగీర్‌బాషా, వెంకటక్రిష్ణారెడ్డి, మాచుపల్లె లక్ష్మీదేవి, లాయర్ ప్రసాద్, నాగభూషణం పాల్గొన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మాజీ ఎమ్మెల్యే ..: సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి, అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు..: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయాన్నే జమ్మలమడుగు మండలంలోని దేవగుడి గ్రామంలో వృద్ధాప్య, వితంతు పింఛన్లు పంపిణీ చేశారు. అక్కడి నుంచి జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 9, 10 వార్డుల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ శివమ్మ, ఆర్డీవో శ్రీనివాసులు, కమిషనర్ ప్రమోద్‌కుమార్, కౌన్సిలర్ బానా శివరామలింగారెడ్డి, చంద్ర, సంతోష్, తదితరులు పాల్గొన్నారు. కాగా మున్సిపాలిటీ పరిధిలోని ఈడిగపేటలో ఎన్డీయే కూటమి నాయకులు, పింఛన్‌దారులు ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం టీడీపీ బీసీ నాయకులు, జిల్లా కార్యదర్శి కుండా తిరుమలకొండయ్య, ఓ.మహబూబ్‌బాష (జార్జి)ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా చిత్రపటాలకు పాలాభిషేకం చేసి స్వీట్లు పంచిపెట్టారు. టీడీపీ నాయకుడు పోతబోయిన గురుప్రసాద్, పింఛన్‌దారులు పాల్గొన్నారు.

చాపాడు..:మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న బోగస్ పింఛన్లను పార్టీలకు అతీతంగా తొలగిస్తామని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. అన్నవరం గ్రామంలో సోమవారం ఉదయం ఎమ్మెల్యే వృద్ధులకు, వికలాంగులకు వారి ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్‌రెడ్డి, పీవో పల్లె ఉపసర్పంచ్ నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు. కాగా మండలంలోని రాజుపాళెం, చియ్యపాడు, అయ్యవారిపల్లె, కేతవరం, ఖాదర్‌పల్లె, చాపాడు, రాజువారిపేట తదితర గ్రామాల్లో టీడీపీ నాయకులు సుబ్బరామిరెడ్డి, సుబ్బరాయుడు, పసల రమణ, పిచ్చపాటి మునిశేఖర్‌రెడ్డి, నారపురెడ్డి, వీరశేఖర్ రెడ్డి, నాయబ్‌రసూల్, అక్బర్, కిశోర్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రామమోహన్, నరసింహారెడ్డి తదితరులు సోమవారం వృద్ధులకు, వికలాంగులకు, ఇతరులకు పింఛన్ డబ్బులు పంపిణీ చేశారు.

పోరుమామిళ్ల..: పోరుమామిళ్ల మండలంలో ఎన్టీఆర్ భరోసా కార్యక్రమంలో భాగంగా పంపిణీ కార్యక్రమాన్ని బద్వేలు కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న నిర్వహించారు. కార్యక్రమంలో పోరుమామిళ్ల ఎంపీడీఓ వరప్రసాద్‌తో పాటు మండలంలోని అన్ని సచివాలయాల సిబ్బంది, ఆరోగ్యసిబ్బందితో కూటమి నాయకులు భాగస్వాములై పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు నగరి భైరవ ప్రసాద్ పాల్గొన్నారు. తోకలపల్లెలో టీడీపీ నాయకులు రావూరి నాగభూషణం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండుగ వాతావరణంలా పింఛను కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పోరుమామిళ్లలో మేజరు పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. కమ్మవారిపల్లెలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ చెరకూరి చెన్నరాయుడు, ఎంపీటీసీ కల్వకూరి రమణ పెన్షన్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో నాయకులు సీతా వెంకటసుబ్బయ్య, సీతాబాలాజీ, తిరుమలశెట్టి సుబ్బారావు, బండి ఓబులేసు, షరీఫ్, జిల్లెల్లో జయరాంగౌడ్, నాగలకుంట్లలో వెంకటరెడ్డి, గురప్పగారిపల్లెలో టీడీపీ నాయకులు మల్లిఖార్జునరెడ్డి, క్రిష్ణంపల్లెలో కొండా క్రిష్ణారెడ్డియూనిట్ సభ్యులు పాల్గొన్నారు.



జమ్మలమడుగు.. కన్నెలూరులో పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆది



పోట్లదుర్తిలో పింఛన్‌ను అందజేస్తున్న సీఎం.సురేశ్‌నాయుడు



ముద్దనూరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న భూపేశ్‌రెడ్డి



బద్వేలు.. వెంకటశెట్టిపల్లెలో పింఛన్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

ఖాజీపేట..: నియోజకవర్గంలో ఉన్న బోగస్ పింఛన్లను వచ్చే నెలలోపు ఏరివేయాలని మైదుకూరు శాసనసభ్యుడు పుట్టా సుధాకర్‌యాదవ్ అన్నారు. సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పుట్టా సుధాకర్ యాదవ్, మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి ఖాజీపేట అగ్రహారంలో పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు లక్ష్మీరెడ్డి, టీడీపీ నాయకులు గుజ్జల శ్రీను, గోవిందురెడ్డి, వెంకటసుబ్బయ్య, జానకీరాం, గంగినాయుడు, ఆదినారాయణరెడ్డి, మల్లికార్జునరెడ్డి, శ్రీనివాసులు, సుబ్బయ్య, ఖదీర్, గోవిందు సుబ్బయ్య, ఫరూక్, రాము, వెంకటరామిరెడ్డి, బుచ్చిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కిశోర్‌కుమార్‌రెడ్డి, వాకమల్ల వెంకటరామిరెడ్డి, కేకే బ్రదర్స్, హబీబ్, చంద్రభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

● **ఇంటికెళ్లి పింఛన్ పంపిణీ..:** మండల పరిధిలోని సిద్ధాంతిపురంలో మంచానికే పరిమితం అయిన పింఛన్‌దారునికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ స్వయానా ఇంటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేశారు.

ప్రొద్దుటూరు..: ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలో ఉదయం 5 నుంచే సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపాలిటీ, పంచాయతీల్లోనూ సచివాలయాల సిబ్బందిచేత ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పంపిణీ ప్రారంభించారు.ప్రతివార్డుల్లో టీడీపీ ఇన్‌చార్జులు, నాయకులు దగ్గర వుండి సచివాలయ సిబ్బంది చేత ఇంటింటికి వెళ్ళి పింఛన్లు పంపిణీ చేయించారు. టీడీపీ నాయకులు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ బచ్చల పుల్లయ్య ,మాజీ మున్సిపల్ చైర్మెన్లు ఆసం రఘురామిరెడ్డి , వీఎస్ ముక్తియార్, వైఎస్ జబీవుల్లా, మండల అధ్యక్షుడు బాబుల్ రెడ్డి ,పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఈవీ సుధాకర్‌రెడ్డి,ఘంటశాల వెంకటేశ్వర్లు, బచ్చల ప్రతాప్, నల్లబోతుల నాగరాజు, ఖలీల్,సోమా బాలయ్య, గంజికుంట ఆంజేయులు కౌన్సిల్లర్లు జంబాపురం వెంకటలక్ష్మీ, వంగనూరు మురళీధర్‌రెడ్డి, చింతకుంట సరితా, మునీర్,వైఎస్ మహ్మద్ గౌస్, జనసేన ప్రతినిధి సుంకర్ మురళి పాల్గొన్నారు.

గోపవరం..: మండల పరిధిలోని పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పేద బలహీన వర్గాల పార్టీ టీడీపీ ప్రభుత్వమని, చెప్పిన వాగ్దానాలు అమలు చేసి దేశ చరిత్రలోనే సీఎం చంద్రబాబు చిరస్థాయిగా నిలిచిపోతారని బద్వేలు మాజీ ఎమ్మెల్యే కె.విజయమ్మ అన్నారు. సోమవారం చిన్నగోపవరం గ్రామంలో అర్హులైన పెన్షన్‌దారులకు పెన్షన్ అందించారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు రామసుబ్బారెడ్డి, రామానాయుడు, శంకర్‌రెడ్డి జడ్పీటీసీ జయరామిరెడ్డి, కొండయ్య, సుధాకర్‌రెడ్డి, బాలచెన్నయ్య, రామచంద్రారెడ్డి తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.





బీ కోడూరులో పింఛను పంపిణీ చేస్తున్న రితీష్‌కుమార్‌రెడ్డి,ప్రొద్దుటూరులో పింఛన్ పంపిణీ చేస్తున్న ముక్తియార్, బద్వేలు 24వ వార్డులో పెన్షన్ పంపిణీ చేస్తున్న ప్రతాప్‌కుమార్

'రాచమల్లు నోరు ఎందుకు తెరుస్తున్నాడో..?'

ప్రొద్దుటూరు, జూలై 1 : ఎన్నికల ముందు వైసీపీ ఎమ్మెల్యేగా వున్న రాచమల్లు ప్రసాద్‌రెడ్డి టీడీపీ గెలిస్తే నవరంధ్రాలు మూసుకుని వుంటానని చెప్పి ఎందుకు నోరు తెరుస్తున్నాడో సమాధానం చెప్పాలని మున్సిపల్ మాజీ ఇన్‌చార్జ్ చైర్మెన్ వైఎస్ జబీవుల్లా డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలు అయ్యాక ఫలితాలు రాకముందు ఆయన చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలు ఇంకా రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా ప్రొద్దుటూరు ప్రజలు మరిచిపోలేదన్నారు. జగన్‌కు పులివెందులలో మెజారిటీ తగ్గింది నీవు ఓటమి పాలయ్యావు అయినా ఇంకా నీకు బుద్ధిరాలేదా అని అన్నారు. టీడీపీ పరిపాలనపై ఏడాది పాటు విమర్శలు చేయనని నీవే నీ నోటి తో చెప్పావు. మరి నెల తిరగకముందే రెండు సార్లు అర్థంలేని విమర్శలు చేసి ఇంకా అబాసు పాలవుతున్నావని గుర్తించుకో అని జబీవుల్లా హితవు పలికారు. సమావేశంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పింఛన్లపై కలెక్టర్‌కు ఫిర్యాదు

చాపాడు, జూలై 1: మండలంలోని అన్నవరం మడూరు, తప్పెట ఓబాయపల్లె గ్రామాల్లోని బోగస్ పింఛన్‌దారులపై కలెక్టర్ విజయరామరాజుకు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్, మండల టీడీపీ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్‌రెడ్డి, పీవోపల్లె ఉపసర్పంచ్ నాగేశ్వరరెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ గ్రామాల్లో బోగస్ పింఛన్‌దారులు ఉన్నట్లు వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆధార్‌కార్డుల్లో పుట్టినతేది మార్చుకోవడం, వికలాంగుల దొంగ సర్టిఫికెట్లతో పింఛన్లు పొందుతున్నారని, ఎక్కువ భూములు ఉన్నవారు కూడా పింఛన్లు పొందుతున్నారని వారు తెలిపారు. అన్నవరంలో 28 మందిపై, మడూరులో 40 మందిపై, టీవోపల్లెలో 26 మందిపై వారు ఫిర్యాదు చేశారు.

● **విచారణ చేస్తాం..:** ఈ విషయమై ఎంపీడీవో రంతులయ్యను వివరణ అడుగగా ఎమ్మెల్యే సుధాకర్‌యాదవ్ ఫిర్యాదు చేసిన పింఛన్లపై రెండు రోజుల్లో విచారణ చేస్తామన్నారు.